# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 26, ఏప్రిల్, 2023 | 16 పేజీలు


## కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలుస్తుంది



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..




2 లో..

## పీఏసీఎస్ పెట్రోల్ బంక్‌కు ఎన్‌ఓసి గ్రహణం

ఎన్‌ఓసి జారీలో అధికారుల నిర్లక్ష్యం

బంక్ ఏర్పాటులో ఆలస్యం అవుతున్న వైనం

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయా గ్రామాల రైతులు

**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని కొంత మంది అధికారులు రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ కు ఎన్‌ఓసి ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. జిల్లాలోని వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతుల సంక్షేమం కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించారు.

## వెయిటేజి రద్దును సమర్థిస్తున్న విద్యార్థులు



2 లో..

### వెయిటేజి శాశ్వత రద్దుకు జీవో 18 జారీ

### కమిటీ అభిప్రాయం మేరకే నిర్ణయం

**ప్రభాతవార్త, వరంగల్**

కమిటీలు వేసి అధ్యయనాలు జరిపిన అనంతరం ప్రభుత్వం ఎట్టకేలకు ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజిని రద్దు చేస్తూ ఈ నెల 19న ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్కువ శాతం మంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పేద విద్యార్థులు వెయిటేజి కారణంగా కొంత మేరకు నష్టపోతున్నారు. కార్పోరేట్ కళాశాలల్లో చదివే ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు వెయిటేజి కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు.



## అభివృద్ధికి నోచుకోని కేసీఆర్ పథకాలు

రాహుల్‌గాంధీపై పార్లమెంట్ అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే

మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం పేరు మీద 9 సంవత్సరాల బడ్జెట్ ఖర్చు చేసినా ఫలితం శూన్యం

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** ప్రమాణం చేసిన భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ లౌకిక వాదానికి వ్యతిరేకంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యలపై కేసిఆర్ నోరు విప్పకపోవడం వెనుక టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక దోపిడి కారణం రాగద్వేషాలకు అతీతంగా పరిపాలన చేస్తామని ప్రమాణం చేసి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యలను కేసిఆర్ ఇప్పటి వరకు ఖండించకపోడం దురదృష్టకరమని ప్రతి సందర్భంలో బిజెపితో బిఆర్‌ఎస్ లాలూచి పడుతున్నది. 16లో..

## దేశానికి రోల్ మోడల్ తెలంగాణ



గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ 8లో..

## పాకాల వాగులో ఇసుక మాఫియా



2 లో..

గ్రామస్థాయి ప్రజాప్రతినిధులే ప్రధాన సూత్రదారులు

అధికారుల సైగలతోనే రవాణా

ఇసుకను డంప్‌లుగా ఏర్పాటు

ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా ఫలితం ఉండదు

ఇసుక దోపిడిదారులతో చేతులు కలిపే అధికారులేవరు

యథేచ్ఛగా రాత్రి , పగలు ఇసుక రవాణా

**మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త**

ఆ ప్రాంతమంతా అటవీ ప్రాంతంలో ఉంటుంది. ముఖ్యంగా మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు సరిహద్దు గ్రామాల నుండి పాకాల వాగు ఉంది. అక్కడ ఇసుక మాఫియాకు హద్దులదుపులు ఉండవు. కొంతమంది ఇసుకను రాత్రి పగలు తేడాలేకుండా కావాల్సిన వారికి ఇసుకను రవాణా చేస్తుంటారు.

# నాణ్యతా ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటిపేజ తరువాయి** నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేసి వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వడగళ్ల వాన నేపథ్యంలో జిల్లాలోని మూడు మండలాల ప్రభావిత గ్రామాల్లో పంటనష్ట వివరాలను వ్యవసాయ, రెవెన్యూశాఖ సమన్వయంతో పనిచేసి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసి ప్రభుత్వ సూచనలు, నాణ్యతప్రమాణాలు పాటిస్తూ ధాన్యం



కొనుగోలుచేసి ఓపి ఎమ్మెస్‌లో ఎంటర్‌చేసి ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆయన ఆదేశించారు.

**- జిల్లాలో ధాన్యం కొనుగోలుకేంద్రాల తనిఖీ..:**

జిల్లాలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ లింగాలఘణపురం మండలం మాణిక్యాపురం, నెల్లుట్ల, కళ్లెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీచేశారు. అలాగే ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ వెంకన్న నర్మెట మండలం కన్నెబోయిన గూడెం, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము పెద్దమడూరు ధరావత్ తండా, డీపీహెచ్ఓ డాక్టర్ మనోహర్ జఫర్‌గడ్ మండలం తిమ్మంపేట, ఓబులాపూర్, హిమ్మత్‌నగర్, మత్స్యశాఖ అధికారి నాగులు అక్కరాజుపల్లి, అబ్దుల్‌నాగారం, డీసీవో కిరణ్‌కుమార్ డీసీఎస్‌వో రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, ఏపీడీ నూరుద్దీన్ వారికి కేటాయించిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.



# హామీల అమలులో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

**మొదటిపేజ తరువాయి** పల్లె ప్రాంతాలు పచ్చదనంతో పాటు మంచి వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య నిర్మాణంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సైరన్ వదలడంతో గ్రామాలలో అభివృద్ధి పనులతో పారిశుద్ధ్య పనులు కూడా ముందుకు సాగలేని పరిస్థితి నెలకొంటుంది. పల్లె ప్రాంతాల అభివృద్ధిలో పల్లె ప్రాంతాలు పట్టుకొమ్మలుగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ అధికారి ఉండాలనే లక్ష్యంతో 2018 సంవత్సరంలో నోటిఫికేషన్ జారి చేసి పంచాయతీ కార్యదర్శులను భర్తీ చేసింది. అయితే నాటి నుండి నేటి వరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తమ గోడును క్రింది స్థాయి అధికారితో పాటు మంత్రులు, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి వరకు విన్నవించుకున్నప్పటికి ఫలితం లేకుండా పోవడంతో సమ్మె నోటీసులు జారీ చేసినట్లు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. 2018 ఆగస్టు 31న నోటిఫికేషన్ వెలువడగా ఇదే సంవత్సరం నవంబర్‌లో రాత పరీక్షలు నిర్వహించారు. డిసెంబర్‌లో ఫలితాలు వెలువడగా 2019 ఏప్రిల్ 11న ప్రభుత్వం వీరికి అపాయింట్మెంట్ జారి చేసింది. అప్పటి నుండి వీరు విధులు నిర్వహించడం జరుగుతుంది. నోటిఫికేషన్‌లో మూడు సంవత్సరాలు ప్రొవేషనరీ కాలంతో పాటు రూ.15వేల వేతనానికి పని చేయాలనే నిబంధన ఉంది. ప్రొఫేషనరీ పిరియడ్ ముగిసిన తర్వాత గ్రేడ్ -04 పంచాయతీ కార్యదర్శులను నియమిస్తామని ప్రభుత్వం హామి ఇచ్చింది. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా మరో సంవత్సరం ప్రొఫేషనరీ పిరియడ్ పెంచుతూ జీవోఎంఎస్ నెంబర్ 26 ప్రకటనను 2021 ఆగస్టు 8న జారి చేస్తూ వేతనం రూపాయలు, 28719ని ఖరారు చేసి ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన గడువు ఈ సంవత్సరం ఏప్రిల్ 11తో ముగిసింది. అయినప్పటికి దీంతో పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 13న పంచాయతీ రాజ్ కమీషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 15న జిల్లా కలెక్టర్లకు అదనపు కలెక్టర్లకు, బీపీవోలకు ఎంపిడివోలకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నోటీసులు అందించారు. వీరికి తీవ్రమైన పని ఒత్తిడితో పాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్, పిఎఫ్, ఈఎస్ఐ కారుణ్య నియామికాలతో పాటు హెల్త్ బెనిఫిట్స్ కూడా అందడం లేదు. వీరు ఉద్యోగంలో చేరినప్పటి నుండి నేటి వరకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.10లక్షల బెనిఫిట్స్‌ను కోల్పోయారు. ఇప్పటి వరకు 45మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మృతి చెందినప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా అందలేదు. జాతీయ స్థాయిలో తెలంగాణ పల్లెలు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అవార్డులను సైతం మన రాష్ట్రం దక్కించుకుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాలలో ప్రజలతో మమేకమై పారిశుద్ధ్య పనులు హరితహారం, ఈజిఎస్‌పనులు, విద్యుద్దీకరణతో పాటు మరోన్నో అభివృద్ధి పనులను చేస్తున్నప్పటికి ప్రభుత్వం మాత్రం తమ గోడును ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 28 నుంచి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్క జూనియర్ పంచాయతీ కార్యదర్శి సమ్మెను విజయవంతం చేయాలని ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే కాలంలో కార్యచరణను రూపొందించి సమస్యల సాధనకు ముందుకు పోతామని కార్యదర్శులు హెచ్చరిస్తున్నారు.

# నిప్పుల కుంపటి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

**మొదటిపేజ తరువాయి** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎండ తీవ్రత గడిచిన కొన్ని రోజులుగా మండిపోతుంది. మండే ఎండకు వడగాలి తోడైంది. ఉదయం 9:30గంటల నుంచి ఎండలు మండి పోతున్నాయి. మధ్యాహ్నం 12గంటల నుంచి ఐదు గంటల వరకు జనం వీధుల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. మండుతున్న ఎండల కారణంగా జనం విలవిలలాడిపోతున్నారు. ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు తెల్లవారుజామున పనులకు వెళ్లి త్వరగా పూర్తి చేసుకుంటున్నారు.

**-వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్త..డాక్టర్ల హెచ్చరిక**

వేసవి తీవ్రత వల్ల చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్య విషయంలో పూర్తిస్థాయి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండల్లో



వారిని తప్పకుండా చల్లటి వాతావరణం ఉన్న ప్రాంతంలో ఉండే విధంగా చూసుకోవాలని కోరుతున్నారు. ఎక్కువగా నీటిని ఇవ్వడమే కాకుండా, వలుచటి మజ్జిగ, నిమ్మరసం ఇవ్వాలని సూచించారు. ఇంకా కొన్ని రోజుల పాటు వేసవి తీవ్రత ఇదే విధంగా ఉంటుందని వైద్య నిపుణులు తెలుపడం విశేషం. వేసవి తీవ్రత వల్ల పంటలు వాడిపోయే పరిస్థితి ఉందని, దానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత వల్ల వడదెబ్బకు గురికాకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

**-అనధికారక విద్యుత్ కోతలు..**

మండుతున్న ఎండలకు, అనధికారిక విద్యుత్ కోతలు అధికమయ్యాయి. దీంతో ఇండ్లలో ఫ్యాన్లు తిరగక ఉక్కపోతకు ఇబ్బంది పడిపోతున్నారు. గతంలో ఎన్నడూ ఈవిధంగా విద్యుత్ కోతలు ఉండేటివి కాదని స్థానిక ప్రజలు అంటున్నారు. దీంతో జిల్లాలో అనేకం అదనపులోడు కారణంగా విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయి. రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడం వల్ల ఒకవైపు దోమలు మరోవైపు వేడి ఉక్కపోతతో జనం బెంబేలు ఎత్తుతున్నారు.

**-పెరిగిన శీతల పానీయాల వినియోగం..**

ఎండల తీవ్రత పెరుగడంతో శీతల పానీయాల వినియోగం పెరిగింది. కొబ్బరి బొండాలు, లస్సీ, మజ్జిగ, ఇతరత్రా పండ్ల రసాలు ధరలను పెంచడంతో వ్యాపారాలు సైతం అంతంత మాత్రమే నడుస్తున్నాయి. ధరలు పెంచకపోతే ప్రస్తుతం గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదని వ్యాపారస్థులు అంటున్నారు. విద్యుత్ ఛార్జీలు, చక్కెర ఇతర ఆహార పదార్థాల ధరలు పెరగడం వల్ల తాము సైతం పెంచక తప్పడం లేదని పలువురు వ్యాపారులు పేర్కొన్నారు. పెట్రోల్, డిజీల్ వినియోగం శాతం ఎండలకు విపరీతంగా పెరిగింది. వాహనాలను ఎండలో పెట్టడం వల్ల ఆవిరైపోతుంది.

## బీఆర్ఎస్ ప్రతినిధుల సభాప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి

దేవరుప్పుల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ ప్రాంగణాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం పరిశీలించారు. సభ ప్రాంగణం, ఆహార ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలను మంత్రి పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాట్లు చేస్తున్న నేతలు, కార్యకర్తలతో మంత్రి మాట్లాడారు. ఏర్పాట్లపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పనులు వేగవంతం చేయాలని, రేపు ఉదయంకల్లా ఏర్పాట్లు పూర్తికావాలని తెలిపారు. సభ నిర్వహణపై మంత్రి తగు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లాభార్గవి సుందరంరెడ్డి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భూపాలపల్లి, ఎప్రిల్24, ప్రభాతవార్త

**మొదటిపేజ తరువాయి** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 95 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతలకు అపార నష్టం

నల్లబెల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



గత వారం రోజుల క్రితం వీచిని గాడుపు దుమారం అకాల వర్షాలతో మొక్కజొన్న మిర్చితోటలు దెబ్బతిన్న సంఘటన మరిచిపోకముందే ఆదివారం సాయంత్రం వీచిన గాడుపు దుమారం అకాల రాళ్ల వర్షాలతో మామిడి కాయ టన్నుల్లో రాలి అపార నష్టం వాటిల్లింది. ఈ సంఘటన మండలంలోని ఆయా గ్రామాల్లో చోటు చేసుకుంది. ప్రకృతి అన్నదాతలపై కన్నెర్ర చేసిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన గొట్టి ముక్కుల నాగ భూషణం అనే మామిడి రైతు రెండున్నర ఎకరాల మామిడి తోట, ఇదే గ్రామానికి చెందిన గద్దె సారయ్య అనే మామిడి రైతు నాలుగు ఎకరాల మామిడి తోట కన్నారావుపేట గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డి అనే రైతు మామిడితోట శంకర్ అనే రైతు మామిడితోటతో పాటు పలు గ్రామాల్లోని మామిడి తోటల్లో ఆదివారం రాత్రి వీచిని గాలులకు వర్షానికి 60 నుండి 65 శాతం మామిడికాయలు రాలిపోవడంతో బాధిత రైతులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకో పది రోజుల్లో చేతికి వస్తుందన్న మామిడి పంట ఇలా వర్షార్పణం అయి రాలిపోవడంతో ఏం చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో ఉన్నాయని బాధిత రైతులు వాపోతున్నారు. రాలిన మామిడిని ఏరించేందుకు నెట్టిన కూలీలకు ఇచ్చే కూలి కంటే మార్కెట్‌లో తక్కువ ధరకు మామిడికాయలు అమ్ముడు పోతున్నాయని దీంతో అప్పుల పాలు అవుతున్నాయనమని రైతులు పేర్కొన్నారు. గత సంవత్సరం సైతం కొన్ని చోట్ల మామిడి తోటల్లో మామిడి పూర్తిగా రాలిన సంఘటన విషయంలో సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులు మామిడి తోటలను సందర్శించి నివేదికలు తయారు చేసినప్పటికి అప్పటి నష్టపరిహారమే ఇప్పటి వరకు రాలేదని ఇప్పుడు జరిగినా ఈ ప్రకృతి వైపరీత్యంతో పూర్తిగా మామిడి తోటలు దెబ్బతిన్నాయని ఇప్పటికైనా సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులు చొరవ చూపి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా మామిడి రైతులకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# నష్ట పోయిన పంటలను పరిశీలిస్తున్న ఈటెల రాజేందర్

**కమలాపూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 24:** అకాల వర్షాలతో గాలి బీభత్సంతో కురిసిన భారీ వర్షానికి మండలాల వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు, మామిడి తొటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని పరి కోల్పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటల ను సోమవారం సబ్బందితో పర్యటించి రైతులను వివారలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బ ంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలు, పంట పొలాల్లో పోసిన దాన్యం తడిసి



ముద్దయి నీళ్ల నుండి ధాన్యాన్ని వేరు చేయా ల్సిన పరిస్థితి ఏర్పదిందని అన్నారు. కమలా పూర్ మండలంలోని శంభునిపల్లి, అంబాల, శ్రీరాములపల్లి, గూడూరు, నేరేళ్ల, గ్రామాల్లో రైతులు పంట నష్టం కోల్పోయారని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే గుర్తించి నష్టపరిహారం అందించాలని, కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో హుజురాబాద్ నియోజకవర్గ కన్వీ నర్ గౌతమ్ రెడ్డి, కనుకుంట్ల అరవింద్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మౌటం సంపత్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, పంగిడిపల్లి సర్పంచ్ చెలికె శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు జెరిపోతుల రమేశ్, సారయ్య, పుల్ల శోభన్‌బాబు, పిల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నదే లక్ష్యం

**గోవిందరావు ప్రభాతవార్త:**



పసర గ్రామ ప్రజలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున మినరల్స్‌తో కూడిన స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్నదే తమ లక్ష్యం అని జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ మాలోత్ అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరమితి సంఘం కాంప్లెక్స్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సర్దార్ సింగ్ హాజరై ప్లాంటును ప్రారంభించి మాట్లాడారు. రూ.15 నుండి రూ.20 వెచ్చించి సామాన్య ప్రజలు శుద్ధి చేసిన మినరల్ వాటర్‌ను ఖరీదు చేయలేక ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో తక్కువ ధరతోనే మినరల్ వాటర్‌ను అందించాలని ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 20 లీటర్ల శుద్ధి అయిన మినరల్ వాటర్‌ను కేవలం రూ.5లకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్ద గ్రామం అయినందున గ్రామ జనాభాకు తగ్గ విధంగా గంటకు రెండు వేల లీటర్ల మినరల్ వాటర్‌ని ఉత్పత్తి చేసే పెద్ద యాంత్రాలను అమర్చి ప్లాంటును నిర్మించినట్లు తెలిపారు. ఈ ప్లాంట్‌లో పిఎసిఎస్ సొంత నిధులతో నిర్మించి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. వ్యాపారము లాభాలు మాత్రమే కాదు ప్రజల ఆర్యోగం కూడా కాపాడవలసిన బాధ్యత ఉంది కాబట్టే ప్రజలకు తక్కువ ధరకు శుద్ధి చేసిన మినరల్ వాటర్‌ను అందించాలని సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు.

## గోగ్గుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మండలంలోని గోగుపెల్లి గ్రామంలో వరి కోతలు దగ్గర పడుతుండడంతో రైతులు అమ్ముకోవడానికి పక్కన ఉన్న శివాపురం గ్రామానికి వరి ధాన్యాన్ని తీసుకొని రావడంతో అమ్ముకోడానికి చాలా రోజులు పడుతుందని అన్నారు. గతంలో శివాపురం గ్రామంలో రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, పీఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, గొగుపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, గద్దల నవీన్, తోట ప్రశాంత్, పెద్ది రాజాబాబు, సంపత్, మదరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలి

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 24:**

కుటుంబ పాలనే ధ్యేయంగా ప్రభుత్వాన్ని నడుపుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో బొంద పెట్టాలని మధిర ఎమ్మెల్యే సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. 400కిలో మిటర్ల పాదయాత్రలో భాగంగా సోమవారం హసన్‌పర్తి మండలంలో వర్ధన్నపేట కాంగ్రెస్ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ అధ్యక్షలన ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఉధ్యమ సంధర్బంగా మాట్లాడిన మాటలకు ఇప్పుడు మాట్లాడుతన్న మాటలకు పొంతన లేదని దోచుకోవడం దాచుకోవడమే ధ్యేయంగా పాలన చేస్తున్నారని అన్నారు. స్థానికి ఎమ్మెల్యే కూడా కెసిఆర్ దారిలోనే కబ్జాలు చేయాలి కోట్లకు పడగ ఎత్తాలని అనుచరులతో సెటిల్ మెంట్లుచేస్తున్నాడని అన్నారు. బిజెపి టిఆర్ఎస్ పార్టీ లోపాయకారిస్థానిక నాయకులు తంగల్లపల్లి తిరుపతి, ఆరెల్ల వెంకటస్వామి, జన్ను రంవిందర్, బి.శ్రీనివాస్, కోడల మురళి, తోకల లక్ష్మారెడ్డి, పుల్ల రవిందర్, సాయిని రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలు ధరించి పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జేపీఎస్, ఓపీఎస్‌లను క్రమబద్ధికరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. వెంకటాపూర్ మండలం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగ భద్రత కోసం రెగ్యులర్ చేయాలని, ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్(టీపీఎస్ఎఫ్) రాష్ట్ర సంఘం పిలుపుమేరకు, ములుగు జిల్లా జూనియర్ కార్యదర్శులు ముఖ్యమంత్రి పోస్ట్ కార్డు ద్వారా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను అందరిని రెగ్యులర్ చేస్తూ వెంటనే జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పోస్టు కార్డులను పంపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు పరంసింగ్, జిల్లా కార్యవర్గ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు తీగల రజిత, వెంకటాపూర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బృందం పాల్గొన్నారు.

## నాంచారదమ్మ జాతరలో సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

మండలంలోని రామానుజాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతరకు తరలివచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ లోకిని రాజు, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేతిరి బిక్షపతి, పల్లకొండ భాస్కర్‌ల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించారు. అనంతరం జాతర వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. నాలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ఎరుకల కులస్తులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చే నాంచారమ్మ భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కావలసిన ఎస్టిమేట్ పంపించాల్సిందిగా పీఆర్ ఏఈ పూర్ణచందర్‌ను ఆదేశించారు. వెంటనే ఎరుకల సంఘం నాయకులతో కలిసి వెళ్లి నాంచారమ్మ జాతర రోడ్డును ఏఈ పరిశీలించారు. మే 5న జరగే జాతర కోసం తాగునీటి వసతి, రోడ్డు సౌకర్యంతో పాటు భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం పట్ల ఎరుకల సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేతరిరాజు, కెంసారం రాజు, మానుసాటి రమేష్, పాలకుర్తి సురేష్, దాసరి గంగయ్య, దాసరి సమ్మయ్య, కేతిరి రమేష్, పాలకుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సహాయమందించిన శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కానూరి అలివేలమ్మ(107) శతబ్దికావృదురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అదేవిధంగా చెరుపల్లి గ్రామంలో(బెస్తగూడెం)ఉ చెందిన కూనరపు నర్సయ్య(75) మృతి చెందగా వారి కుటుంబాలను శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు మృతుల కుటుంబాలను కలిసి, పరామర్శించి మనో ధైర్యం కల్పించి ఒక్కో కుటుంబానికి దశ దిన కర్మలకు బియ్యం, నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకలు బండ్ల మధుప్రసాద్, యూత్ అధ్యక్షులు గుమ్మల వీరస్వామి, వణుకురి పేరయ్య, రాజుపేట గ్రామ అధ్యక్షుడు చదలవాడ సాంబశివరావు, కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్, యూత్ అధ్యక్షుడు కర్రి శ్రీను, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్డి హుస్సేన్, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు రాయ సాహెబ్, శానం నరేందర్, ఎగ్గడి ఆర్జున్, ఆక ఓ మంచాల నాగేంద్ర కుమార్,పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే విరమించుకోవాలి

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ నాయకులు ఈటెల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను విరమించుకోవాలని కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా మాట్లాడుతూ.. మునుగోడు ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నుండి రూ.25కోట్లు తీసుకున్నరని బీజేపీ నాయకులు ఈటెల రాజేందర్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసహరించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి భాగ్యలక్ష్మి అమ్మవారి గుడిలో ప్రమాణం చేసినట్టు, కాంగ్రెస్ పార్టీ 25 కోట్లు తీసుకున్నదని నువ్వు కూడా ప్రమాణం చేసి నీ నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ బొల్లే భాస్కర్, యూత్ మండల అధ్యక్షులు బోట నాగేష్, మహిళా అధ్యక్షురాలు సునార్కని చిలుకమ్మ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దబ్బకట్ల శ్రీనివాస్, ముప్పనపల్లి సర్పంచ్ చీదరి మౌనిక సుమన్; ఏటూరు ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్‌కుమార్, మండల యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్, సింగారం ఉపసర్పంచ్ గడ్డం నాగేష్, చింతగూడెం ఉపసర్పంచ్ జంగా కృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు చెర్ప పగిడయ్య, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ సునార్కని సాంబశివ, చింతగూడెం గ్రామ అధ్యక్షులు వంగల సుమన్, బుట్టాయిగూడెం వార్డు మెంబర్ సునార్కని రఘుపతి, మండల నాయకులు సునార్కని చలపతి, కంఠం రాఘవులు, దుర్గం రామ్మూర్తి, తిప్పనపల్లి నాగేష్, సునార్కని ఆనందరావు, మండల యూత్ నాయకులు సునార్కని జలంధర్, దుర్గం నరేష్, తిప్పనపల్లి విజయ్‌కుమార్, దుర్గం మల్లికార్జున్, దుర్గం సంతోష్, కావేరి సురేందర్, సాంబయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు సునార్కని రణధీర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేయూత

**చెన్నారావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బెస్ట్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేయూతనందించింది. పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాల్‌సెట్ పరీక్షతో పాటు గురుకులాల పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు బెస్ట్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి బాలాజీరావు సోమవారం విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభావంతులు, నిరుపేద విద్యార్థులు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నారన్నారు. అలాంటి వారిని ప్రోత్సహించేందుకు తాము ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, మాధవి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ముందున్న లక్ష్యం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ సాధించడమే మన ముందున్న ఏకైక లక్ష్యం అని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మందకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ కార్యాలయంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మందకుమార్ హాజరై మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా ప్రతి మాదిగ పల్లె దండోరా జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి మాదిగ కార్యకర్త, ప్రతి మాదిగ పల్లెను ఉద్యమ ప్రయోగశాలలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు మాదిగా జాతి ఉద్యమ నాయకులు ఉద్యమాన్ని పునర్ నిర్మించాలని, తనదైన శైలిలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జన్ను రవి, నెమలి నరసయ్య, వావిలాల స్వామి, మడిపల్లి శ్యాంబాబు, గజ్జల ప్రసాద్, స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య, వావిలాల సాంబశివరావు, మరాటి రవీందర్, తోకల రాంబాబు, స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు పేరాల బలరాం, గడ్డం సారయ్య, ఆజాద్, మడిపల్లి ఎల్లన్న, వెంకటేష్, పిహెచ్‌పి నాయకులు కడారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు బోధించాలి

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

*కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు బోధించాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని యంపిడిఓ తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను క్రమంగా నిర్వహించాలని, మెనూ ప్రకారం పిల్లలకు భోజనం, కోడిగ్రుడ్లు, బాలామృతం మొదలగు పౌష్టికాహారాలను అందించాలని అన్నారు. పిల్లలకు పాఠాలు బోధించడంతో పాటు ఆటపాటలతో ఆడించాలని తెలిపారు. ఈతనిఖీల్లో యంపిడిఓతో పాటు ఏపిఓ నేరడ వెంకన్న, అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులు ఉన్నారు.

## పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టిన జేపిఎస్‌లు

*కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కార్యాచరణలో భాగంగా సోమవారం కాటారం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించి మద్ధతు తెలిపారు. సమ్మతి పత్రాలతో నిరసనను వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనిరసనలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కరుణాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ డిప్యూటీ సిఈఓ రఘువరణ్‌కు ఘన సన్మానం

*కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఉప కార్యానిర్వాహణ అధికారి మాకం రఘువరణ్‌ని ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఏపిఓ నేరడ వెంకన్న, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలలో రెండు పూటలా నీటిని పట్టాలి..

**-మొలకెత్తని బ్యాగులలో లోకల్ సీడ్స్‌తో నాటించాలి**

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

*కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీని సోమవారం కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. నర్సరీలో మొలకెత్తని బ్యాగ్‌లలో లోకల్ సీడ్స్ కానీ, పూల మొక్కల కొమ్మలను మందార, గులాబి, మల్లె, గన్నేరు తదితర మొక్కలను కటింగ్ చేసి నాటాలని సూచించారు. అదేవిధంగా అటవీ మొక్కలు రావి, జువ్వి, వేప, కానుగ మొదలగు మొక్కలను, లోకల్ సీడ్‌లను పెట్టాలని తెలిపారు. నర్సరీలలో ఎప్పటికప్పుడు గడ్డిని తొలగించి ప్రతి రోజు రెండు పూటలా ఉదయం ఏడు గంటలకు మరియు సాయంత్రం ఐదు గంటల తార్వత నీటిని పట్టాలని సూచించారు. యంపిడిఓతో పాటు ఏపిఓ నేరడ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సురేష్, వాచర్ ఉన్నారు.

## నేడు గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు

*కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు రెండవ విడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు కాటారం పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. సదస్సులో జడ్పీ ఛైర్‌ఫర్సన్, ఎంపిపి, సర్పంచ్‌లు, యంపిటీసీలు, మండల ప్రత్యేకాధజకారి, యంపిడిఓ, తాసీల్దార్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు, డివిఏహెచ్ఓ, గొర్రెల సంఘ సభ్యులు పాల్గొంటారని వారు తెలిపారు. అవగాహన సదస్సులో రెండవ విడతలో ఉన్న ఒక్క సభ్యుల వివరములు, డెత్ బెనిఫిషరీస్ లిస్ట్ తీసుకోవడం, కేటాయించినటువంటి అకౌంట్లో డబ్బులు జమ చేయడం ఎలా జమ చేయాలో వివరించడం జరుగుతుందని తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*మల్హర్‌రావు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కేశరాంపల్లి గ్రామానికి చెందిన గంట కొమురక్క ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఖర్చుల పాలై సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.18వేల చెక్కును సోమవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురక్కకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శనిగల శ్రావణ్, సీనీయర్ కాంగ్రెస్ నాయకుడు కొడారి చిన్నమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు బండి మల్లేష్, నాయకులు పోచంపల్లి రవి, బొల్లం సమ్మయ్య, మెట్ల శంకరయ్య, కొడారి మల్లేష్, వెంకన్న, సమ్మయ్య, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పిఎంపి జిల్లా ఉపాధ్యక్షునిగా కుమార్ యాదవ్

*మల్హర్‌రావు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



తెలంగాణ ఆర్ఎంపి. పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా రెండవసారి మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ ఆయదవ్‌ను నియామకం చేసినట్లుగా ఆర్ఎంపి. పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమార స్వామి, జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌లు సోమవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గానికి కుమార్ యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ వైద్యుల సమస్యలు, ప్రభుత్వం ఆర్ఎంపి. పిఎంపీలకు ఇవ్వాల్సిన పారా మెడికల్ శిక్షణ తరగతుల పున:ప్రారంభంపై తనవంతుగా పోరాటం చేస్తానని కుమార్ యాదవ్ ఈసందర్భంగా వెల్లడించారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసి మెంబర్‌గా కోటగిరి సతీష్‌గౌడ్

*టేకుమట్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ఎంపేడు గ్రామానికి చెందిన ప్రశ్నించేగొంతు కోటగిరి సతీష్‌గౌడ్‌ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి ) తెలంగాణ రాష్ట్ర ఈసి మెంబర్‌గా నియమించడం జరిగింది. జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ డా మహ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య చేతుల మీదుగా నియమక పత్రం అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మట్లాడుతూ చట్టాలు, హక్కుల పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, మానవ హక్కుల ఉల్లంఘనలకు గురికాకుండా మరియు అవినీతి రహిత సమాజం కోసం పని చేస్తూ చైతన్య పరిచే దిశగా సంస్థను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడానికి కృషి చేస్తానని ఇటువంటి గొప్ప అవకాశం ఇచ్చిన మానవ హక్కుల కమిటీ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య కి ప్రత్యేక ధన్యవాధాలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శులు ఎలకంటి రాజు, యాసారపు కర్ణాకర్ పోలోజు రామూర్తి రమేష్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఈసి సభ్యులు తోట రాజయ్య తాటికంటి రవికుమర్, దయ్యాల సదయ్య, మహేందర్ గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమర్ యాదవ్, ప్రదాన కార్యదర్శి అమృత అశోక్ కురుమ, ఉపాధ్యక్షులు బొమ్మ శంకర్, అధికార ప్రతినిధి, బైకని రమేష్ యాదవ్ ప్రచార కార్యదర్శి గాలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంలో శాఖమూరి అమర్

*చిట్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



మండలంలోని జూకల్ హై స్కూల్ పూర్వ విద్యార్థి శాఖమూరి అమర్ అనేక సేవ కార్యక్రమాలు చేపడుతూ సేవా దృక్పథంతో తరిస్తున్నాడు. సోమవారం జరిగిన పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో శాఖమూరి అమర్ పాల్గొని తన సేవా కార్యక్రమాన్ని విస్తరింప జేశాడు. క్రెడై సంస్థ ద్వారా పాఠశాలకు రూ 5లక్షలతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో ముఖ్య భూమిక పోషించాడు కన్న తల్లిదండ్రులను గ్రామాన్ని విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను తను ఎన్నడు మరువబోమని స్పష్టంగా చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకోగా ఆయన సేవా దృక్పథం గొప్పదని స్థానికులు కితాభిచారి, మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి అమర్ జూకల్ పాఠశాలలో 1986-87లో పదవ తరగతి పూర్తి చేశాడు. అనంతరం వ్యాపారం రిత్య వరంగల్‌లో స్థిరపడ్డారు. అమర్ సేవ దృక్పధాన్ని గ్రహించిన గ్రామస్తులు అతనికి కృతజ్ఞతలు తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలపై మమకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంపట్ల సర్పంచ్ పుట్టపాక మహేందర్ వర్షం వ్యక్తం చేశారు.

# హన్మకొండలో సూపర్ హిట్టయిన భట్టిపాదయాత్ర

-హోరెత్తిక కార్యకర్తల నినాదాలు,
మోగిన డప్పుల దరువులు
-అభివాదం చేస్తూ సమస్యలు ఆలకిస్తూ అభివాదం చేస్తూ సమస్యలు ఆలకిస్తూ
- కదనోత్సవంతో కాంగ్రెస్ కార్యకర్తలు



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కేంద్రంలోని కాకతీయ యూనివర్సిటీ నుంచి రంగుబార్, తిరుమల జంక్షన్, సుబేదారి పోలీస్ కలెక్టర్ ఆఫీస్, ఆర్ఈసి ఫాతిమానగర్, కాపిపేట, డిజిల్ కాలనీ వరకు కొనసాగింది. ఈ పాదయాత్రకు వేలాది మంది కదిలి వచ్చి భట్టి విక్రమార్క పూలమాల, శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం బట్టి విక్రమార్కతో కలిసి పాదయాత్రలో కదం తొక్కారు. దారి పొడవున ప్రజలకు అభివాదం చేస్తూ వారు చెబుతున్న సమస్యలను ఆలకిస్తూ విక్రమార్క తన పాదయాత్ర కొనసాగించారు. తిరుమల జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. సయాంనగర్‌లో రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బట్టి విక్రమార్క ఘనంగా నివాళ్లర్పిచారు. వేలాదిగా తరలివచ్చి కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులతో వరంగల్లును జన సునామి ముంచేసినట్లు కనిపించింది. హనుమకొండ పట్టణంలో ఎటు చూసినా కాంగ్రెస్ పతాక రెపరెపాలతో త్రివర్ణ మయమైంది. అడుగడుగున ప్రజల బ్రహ్మరథం పట్టారు. దారి పొడవున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్ది తమ అభిమానాన్ని చాటుకున్నారు. పాదయాత్ర అసాంతం కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ జెండాలు చేత పట్టి... భట్టి వెంట సైన్యంలా నడిచారు.




## ధ్వజస్థంబ నిర్మాణానికి లక్ష యాబై వేల విరాళం

రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామాలయ ద్వజస్థంబ నిర్మాణానికి మంగళవారం జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ దంపతులు 150000 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, గబ్బెట బాబు, సంది, వంశీధర్‌రెడ్డి, గూడెల్లి, వెంటయ్య, గాడిపెల్లి రాములు, బూరు యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా ఈ సందర్భంగా మండ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంద జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎండి నయిమ్, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, మండల పార్టీ సహాయ కార్యదర్శి ధౌడిశెట్టి రామరావు, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, మండల పార్టీ సహాయ కార్యదర్శి దౌఇశెట్టి రామారావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, పార్టీ నాయకులు బెల్లం యాదగిరి, గుడ్ల గురునాథమ్, ఐత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

దుద్దిళ్ల సర్దిండ అనే శీర్షికన స్పాట్ వాయిస్ పత్రికలో ప్రచురితమైన వార్త అసత్యపు వార్త అని దీంతో శ్రీధర్‌బాబును అప్రతిష్టపాలు చేసేలా వార్త కథనం ఉందని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్రతిష్ట పాలు కావాలనే ఉద్దేశ్యంతోనే నిరాధారమైన వార్త వ్రాశారని భావిస్తూ, ఎలాంటి ఆధారం లేకుండా కుట్రపూరితంగా దురుద్దేశ్యంతో వార్తను ప్రచురించిన సదరు పత్రిక ఎడిటర్ చెలిక రాజేంద్ర ప్రసాద్, ఇందులో సంబంధం ఉన్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఫిర్యాదు చేసిన క్రమంలో వారితో పాటు మహాముత్తారం మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, కొత్తపల్లి, శంకరాంపల్లి సర్పంచ్‌లు రఘురాం నాయక్, అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కర్క ఉమాశంకర్, గడవేని దేవేందర్ యాదవ్, రాజు నాయక్, తోటపల్లి సంపత్, మోత్కు మహేష్, గుర్రేటి శివసాయి, గడిపెల్లి వెంకటరాజం, జిల్లెల సాగర్ తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పార్టీకోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తను పార్టీకి కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి ప్రతినిధుల సభను ప్రారంభించి తదనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, అమరవీరుల స్థూపం పట్ల వద్ద నివాళ్లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తల కోసమే మా తపనా అన్నారు. ఇప్పటి వరకు ఉద్దేశ్యపూర్వకంగా నేనెవరిని ఇబ్బంది పెట్టలేదన్నారు. సహాయం చేసి పది మందికి చెప్పే అలవాటు నాకు లేదు చేసిన సాయం గుట్టుగా ఉండాలని మా అమ్మ ఎప్పుడు చెప్పేది. కార్యకర్తలు పార్టీ కోసం పని చేయాలి... ఇంటి కోసం తపన పడాలన్నారు. నాకు ఏది కూడా సులువుగా రాలేదు. ఈ స్థాయికి రావడానికి ఎంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు. ఇన్ని ఏండ్లలో కంటి నిండ నిద్రపోలేదు.... కడుపునిండా తినలేదన్నారు. ఎన్నికలకు ఇంకా ఐదు నెలలు ఉన్నాయి మే నెలలో కార్మికులు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కోటి రూపాయలతో కార్మిక భవన్ ఏర్పాటు చేస్తాం. ఈ నగరంలో స్ట్రీట్ వెండర్స్‌తో పాటు స్ట్రీడ్ రౌడీస్ కూడా ఉన్నారన్నారు. కొంత మంది చిల్లర గాళ్లు ఎలాంటి ఆదారాలు లేకుండా నాపై అనేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారి విమర్శలకు నేను మౌనంగా ఉన్నా.. నా మౌనాన్ని అలుసుగా చూడద్దన్నారు. నాకు పబ్బులు, క్లబ్బులకు పోవడం అలవాటులేదు. నాపై ఆరోపణలు చేస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టే అన్నారు. ఎదిగినకొద్ది ఒదిగి ఉన్న అంతే ఎవరికి ఎలా సమాదానం చెప్పాలో బాగా తెలుసు. నాపై ఎప్పుడైనా అలిగిని వాళ్లు ముప్పై ఏండ్ల నా రాజకీయంలో ఏదో ఒక రోజు నాకు తోడుగా ఉన్న వారే.. తొమ్మిది ఏడ్లలో ఒక్కో డివిజన్‌లో 25 నుండి 30 కోల్లకు తగ్గకుండా అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతురుణ విమోచన కమిషనర్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, లైబ్రెరి చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేట్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీమా చెక్కు అందించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండలం కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంగ సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారికింది బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున పార్టీ భీమా నుండి మంజూరు అయిన 200000 చెక్కును మృతుని భార్య కొంగ అనితకు ఈ రోజు దేవరుప్పుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సబలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అర్ డబ్ల్యూ ఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటసి రంగుకుమార్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధాకర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్ గారె నర్సయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అయిత రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పౌజ్ బదిలీలను చేపట్టాలని ర్యాలీ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

జిల్లాలో స్టౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని కోరుతూ ఉపాధ్యాయులు హన్మకొండలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్‌ల ఎదుట శాంతియుత ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర స్పౌజ్ ఫోరమ్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ స్పౌజ్ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని, స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. తొలుత ఉపాధ్యాయు, ఉపాధ్యాయినిలు, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వదరకు ర్యాలీ వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సురేష్, వేణుగోపాల్, నేదునూరి శ్రీహరి, శ్రీనివాసస్వామి, హేమలత, గౌసియా, శరత్, రాంగోపాల్‌రెడ్డి, హుస్సేన్ తదితరులతో పాటు 150 మంది పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్దే నాలక్ష్యం

## - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**





నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చేయడమే తన జీవిత లక్ష్యమని తనకు పదవి, అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం పని చేస్తానని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్లీనరి సమావేశంలో భాగంగా స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన ప్లీనరికి అధ్యక్షతన వహించి ఉపన్యాసించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిష్కార్భావించినప్పటి నుండి 8 ఏండ్ల పాలనలో తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు కూడా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని 2018లో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకోవాలనే లక్ష్యంతో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్నానని తెలిపారు. డివిజన్‌లోని పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట చెరువుల్లోకి గోదావరి జాలాలను రప్పించాలనే నా చిరకాల కోరిక నేరవేరిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాన్నారు. నర్సంపేట డివిజన్లో లక్ష 67 ఎకరాల సాగుభూమి ఉందని గోదావరి జలాలు రావడం వల్ల వేసవిలో సైతం లక్ష 20 వేల ఎకరాల పంట సాగు అవుతుందన్నారు. నర్సంపేట డివిజన్‌లో ఇరిగేషన్ సర్ప్యాట్‌గా చేశానని ప్రస్తుతం రైతులకు ఎలాంటి నీటి తిప్పలు లేవన్నారు. రూపాయలు 20 కోట్లతో చెక్‌డ్యాములు నిర్మించి ఎస్సారెస్పి కాల్వ ద్వారా 272 చెరువుల్లోకి నీరు తెప్పిస్తున్నామన్నారు. అదేవిధంగా రైతులకు నిరంతరాయ విద్యుత్‌ను అందించేందుకు గతంలో 13 సబ్‌స్టేషన్లు ఉంటే అదనంగా 14 సబ్ స్టేషన్లు నిర్మించామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ధాన్యం నొల్వ చేసుకోవడానికి గోడాంలు నిర్మించామన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా పథకాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రైతుబంధు పథకం ద్వారా రూపాయలు 786 కోట్లు అందించామని రైతుబీమా ద్వారా కూడా డబ్బులు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆరు వేల గొర్రెల యూనిట్లు, వెయ్యి పాడిగేదెల యూనిట్లు వంద దళిత బందు యూనిట్లు అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద రూపాయలు 60 కోట్లు అందించామన్నారు. అదేవిధంగా డివిజన్‌లో ఆరు వేల ఎకరాల అటవీ భూములకు హక్కుపత్రాలు అందించామన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఉపాధిహామి పథకాల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ప్రజల ఆశిస్సులు ఉంటే భవిష్యత్తులో కూడా మిగిలిపోయిన పనులు చేస్తామని హామి ఇచ్చారు. దళితుల అభివృద్ధితో పాటు గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి సీసీ రోడ్లు మంజూరి చేశారన్నారు. ప్రతపక్ష పార్టీలు ఎన్ని అబద్దపు మాటలు చెప్పినా ప్రజలు అభిశృద్ధి చూస్తున్నారని రాభోయే రోజుల్లో కూడా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గెలువడం కాయమని కేసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు, నాయకులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ వారికి ఆర్థిక ఆపదలో సహాయం చేయడానికి రూపాయలు రెండు కోట్ల భరోసా నిధిని ఏర్పాటు చేస్తున్నామని ఇందుకోసం తన ఏప్రిల్ నెల జితాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామిని స్పూర్తిగా తీసుకొని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ భరోసా నిధికి రూపాయలు రెండు లక్షలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర కమిటి సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, నల్లా మనోహర్‌రెడ్డి, గుండాల మధన్‌కుమార్, బానోతు సంగులాల్, బీరం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణరెడ్డి, డివిజన్‌లోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, సొసైటి చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు రైతు సమన్వయ సమితి కన్వీనర్లు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

మండలంలోని బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఉద్యమ పార్టీగా నాడు ప్రారంభమై నేడు దేశం మొత్తం బిఆర్ఎస్ పార్టీ ప్రభావితం అయిందని దీనికి కారణం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పతకాలు, పారదర్శక పాలనే అని ఆయన గుర్తు చేశారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని దీని కోసమే టిఆర్ఎస్ పార్టీయే బిఆర్ఎస్ పార్టీగా మార్చడం జరిగిందన్నారు. రాభోయే రోజుల్లో దేశం యొక్క దశ నిర్దేశ బిఆర్ఎస్ ప్రభుత్వమే తేలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఊరురా గులాబి జెండాను ఎగురవేయడంతో పాటు గులాబి తోరణాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం నర్సంపేట పట్టణంలో జరిగే ప్లీనరి సమావేశానికి క్రీయాశీలక కార్యకర్తలు, సీనియర్ నాయకులు బయల్దేరారు.

### దుగ్గొండిలో....

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సుకెనె రాజేశ్వర్‌రావు ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల కేంద్రం తొగర్రాయి, ముద్దునూరు, దేశాయిపల్లి, లక్ష్మిపురం, తిమ్మంపేట గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గులాబి జెండాను ఆవిష్కరించారు. అనంతరం నర్సంపేట ప్లీనరికి బిఆర్ఎస్ శ్రేణులు తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఓడేడి తిరుపతిరెడ్డి, రేవూరి సురేందర్‌రెడ్డి, పాషం పోషాలు, బొమ్మగాని ఊర్మిల వెంకటేశ్వర్లు, పాండవుల సురేందర్, మోడెం విద్యాసాగర్, ఎంపిటిసి కొంగర అరుణరవి, ఎంపిటిసి మోర్తాల రాజు, తుమ్మలపల్లి మహేందర్, యార శ్రీనివాస్, సాయిని రాజు, రాస కిరణ్, పూసాని తిరుపతి, రాంబాబు, అఖిల్, కూస రమేష్, యాదగిరి సుధాకర్, కామిశెట్టి ప్రశాంత్, రంగారావు, లింగమూర్తి, రవికుమార్, దొనపాటి జనార్ధన రెడ్డి, బీరం ప్రభాకర్, సమ్మిరెడ్డి, తోటకూరి రాజు, ఎలకంటి కుమారస్వామి, తోటకూరి రమేష్, చంద్రమౌళి, సమ్మిరెడ్డి, అశోక్, బొమ్మగాని లక్ష్మణ్, పురుషోత్తం, మోహన్‌రావు, రాజేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

### నెక్కొండలో...

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండలో బిఆర్ఎస్ పార్టీ జెండా నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొణిజెటి బిక్షపతి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ దీవెనబోయిన వీరభద్రయ్య, గరికపాటి కృష్ణరావు, యూత్ అధ్యక్షుడు బొడ్డుపల్లి రాజు, తాటిపెల్లి శివ, ముఖ్య నాయకులు, యూత్ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నర్సంపేటలో జరుగు నియోజకవర్గ ప్లీనరీ సమావేశాలకు తరళివెళ్లారు.

# చిన్నారుడిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో మంగళవారం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిప్ప నాగరాజు చాందిని దంపతుల కుమారుడు చిప్ప జత్విక్ ప్రధమ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారుడు జత్విక్‌ను ఏఐసీసీ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములు కల వినోద్న సాంబయ్య, పెండెం లక్ష్మి రామానంద్, సీనియర్ నాయకులు చింతల కమలాకర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంకీస మదన్‌గౌడ్, పంబి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల నగర్‌లో ప్రభుత్వ పాఠశాల పున ప్రారంభించాలి



**నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

కాకతీయుల నగర్‌లో ప్రభుత్వ పాఠశాల పున ప్రారంభించాలి,పాఠశాల భూమిని రక్షించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అన్నారు.మగళవారం నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర తొమ్మిదో వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పునప్రారంభించాలని,ఆ పాఠశాల భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని భూమిని కాపాడాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎంఈవో(కార్యాలయంలో సిబ్బందికి భారత్)కి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ గత పది సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు లేదని నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల మూతవేసి అధికారులు మా యొక్క పాఠశాల ప్రభుత్వ భూమి అన్యక్రాంతికి గురవుతున్నప్పటికీ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలకు వెళ్లి అట్టి పాఠశాల స్థలం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు మరియు రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఏదైతే కాకతీయ నగర్‌లో మూతపడ్డ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడి అట్టి ప్రభుత్వ పాఠశాల ప్రారంభిస్తే అక్కడ ఉన్న పేద మధ్యతరగతి విద్యార్థులు పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తారని అన్నారు లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, సునీల్, సాయి, రవి, కిరణ్ కుమార్, సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల రాసిన రెండు పాటల సీడీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ ప్లీనరీలో నర్సంపేట ప్రముఖ రచయిత గాయకులు నెల్లుట్ల రాసిన రెండు పాటలు మంగళవారం నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పాటకి నిర్మాతగా జడ్జివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మ్యూజిక్ భరత్, సింగర్ పాటమ్మ రాంబాబు, జూపాక శివలు పాడటం జరిగింది.

# మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

**దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన వీనవంక శంకర్ ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో రూపాయలు 20వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు ముస్కు రాజు, ప్రధాన కార్యదర్శి గంగాడి అశోక్‌రెడ్డి, శ్రీరామోజు బిక్షపతి, లోనె తిరుపతి, వేముల భగవాన్‌రెడ్డి, బచ్చయ్య, రమేష్, లింగమూర్తి, వేణు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వైవి. గణేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను మరియు రిపోర్టులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్దిదారుల వివరాలు ట్యాబ్‌లలో నిక్షిప్తపరచాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలని, అర్హులైన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దగ్గర



చూపు ఉన్న వారిని గుర్తించి వెంటనే కళ్ల అద్దాలు ఇప్పించాలని, ప్రిస్క్రిప్షన్ గ్లాస్‌కు ఆర్డర్ చేసి వారికి వెంటనే కళ్ల అద్దాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శిబిరానికి వచ్చిన పేషెంట్ల నుంచి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలు కంటి వెలుగు శిబిరం ద్వారా మాకు ఎంతో ఉపయోగపడుతుందని, దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే పరీక్షలు నిర్వహిస్తూ కళ్ల అ ద్దాలు ఇస్తున్నారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగరాజు, తహసీల్దార్ సంజీవ,డేటా ఎంట్రీ ఆపరేటర్ ధిలీఫ్, ఏఎన్ఎం సుజాత మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోని బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన జెండా పండుగగా ఆడంబరంగా మంగళవారం జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో గోవిందరావుపేట, చల్వాయి, సర్పంచ్ వీసం సమ్మయ్య, పసర గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీను, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాటికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ .. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఎదిగిందని బీఆర్ఎస్ పథకాలే కేసీఆర్‌కే శ్రీరామరాక్ష అని, అభివృద్ధి పథకాలే మళ్ళీ కేసీఆర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రిని చేస్తాయని, మతా మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ముస్లింలకు రిజర్వేషన్‌లను రద్దు చేయడం బీజేపీకి సరైన నిర్ణయం కాదని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో వారికి డిపాజిట్లు కూడా దక్కవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెలిశాల స్వరూప, పీఏసీఎస్ డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలసీల ప్రసాద్, సంసోత్ రాజన్ననాయక్, వరదం చందర్‌రాజు, జిల్లా నాయకులు రెడ్ల సంతోష్, గొల్లల నర్సిరెడ్డి, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాంపూర్ణ చందర్, అనిశెట్టి రామకృష్ణ, లాకావత్ నరసింహానాయక్, భూరెడ్డి మధు, భూక్య సుమలత, బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, సన్నగుండ్ల వెంకన్న, చుక్క గట్టయ్య, సుడి సతీష్‌రెడ్డి, అనిశెట్టి పుల్లయ్య, ఏకుల ధనంజయ, రసపుత్ లింగయ్య, అరటిపండ్ల సారయ్య, చల్ల పాండురంగ, పసుమర్తి నాగేష్, ఇంజపూరి రాజయ్య, యాస పూలమ్మ, బైకానీ ఓదేలు, అప్పిరెడ్డి, చల్ల శ్రీనివాస్, చుంచు యాకుబ్, పసుల సమ్మయ్య, గడ్డం సారయ్య, ఊటుకూరి వెంకటరామయ్య, పసల భద్రయ్య, ముఖ్యకార్యకర్తల అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, మహిళా కమిటీలు హాజరయ్యారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**ఏటూరునాగారం (రూరల్), ప్రభాతవార్త ::** బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ములుగు జిల్లా జడ్పీచైర్మన్, జిల్ల అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్‌ల ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్‌కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కండీ ఖాజాపాషా, సీనియర్ నాయకులు తుమ్మా మల్లారెడ్డి, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.వలియాబీ సలీం, దడిగల సమ్మయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూర్ మహేష్‌గౌడ్, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న, చంద్రబాబు, కోట నర్సింహులు, ఈసం స్వరూప, తురం పద్మ, వావిలాల రాంబాబు, ఈసం రామ్మూర్తి, జాడి జోజారావు, గండేపల్లి నరసయ్య, గారం ఆనంద్, కొండాయి చిన్ని, రాంనగర్ సర్పంచ్ రమాదేవీ, రమేష్, గ్రామకమిటీ అధ్యక్షుడు జయకృష్ణ, ఖాతా



యాదగిరి, అట్టిక నాగేశ్వరరావు, లొట్ట పెట్టల రాజేష్, వావిలాల మత్తయ్య, దేపాక శ్రీరాములు, పర్వతాల రమేష్, ఎం.డీ.అరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంచెన్‌చెరువు పల్లి ఉపాధ్యాయుడిపై డీఈఓకు ఫిర్యాదు

## విద్యార్థులను వేధిస్తున్న ఉపాధ్యాయుడు సురేష్



**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెరువు పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఉడుత సురేష్ పై విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్థులు మంగళవారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి, క్వాలిటీ విద్యా కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారిచ్చిన ఫిర్యాదు వివరాలిలా ఉన్నాయి. ఇటీవల జనవరి మాసంలో జీవో నెంబర్ 317 లో మహబూబా బాద్ జిల్లా గూడూరు పాఠశాల నుండి ములుగు జిల్లా ఇంచంచెరువు పల్లి పాఠశాలకు నుండి వచ్చిన ఉపాధ్యాయుడు సురేష్ తరుచూ పిల్లలను కొడుతూ వేధిస్తున్నాడని, అనవసరంగా విద్యార్థులను వాతలు వచ్చేట్లు కొట్టడం జరుగుతుందని అన్నారు. పేరెంట్స్ మీటింగ్‌లో తన ఇష్టానుసారం మాట్లాడటం జరుగుతుందని, విద్యార్థులను తరచూ అకారణంగా కొట్టడం, పైశాచిక ఆనందం పొందుతూ, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వాళ్లను వేధించడం, ప్రధానోపాధా యుడిని వేధించడం, విధులు సక్రమంగా నిర్వహించక పోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామసు లపై విద్యార్థుల తల్లిదండ్రులపై, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ పై, ప్రధానోపాధ్యాయుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని అన్నారు. గతంలో పనిచేసిన పాఠశాలలో సైతం ఇతని పరిస్థితి ఇలాగే ఉండేదని, అతని స్వగ్రామమైన నల్లబెల్లిలో కూడా ఇతని ప్రవర్తన వింతగా ఉంటుందని తెలిసినట్లు వారు పేర్కొన్నారు. ఇతనిపై విచారణ జరిపి వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు




## లక్ష్మీదేవిపేటలో ఈదురు గాలుల బీభత్సం

### మరుగుదొడ్డిపై కూలిన తాటిచెట్టు

### గాలికి లేచిపోయిన రేకులతో నిరాశ్రుయులు

### ఆదుకోవాలని సమ్మయ్య, సంపత్ రావుల వేడుకోలు



**వెంకటాపూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సోమవారం రాత్రి ఈదురు గాలి, వర్షం బీభత్సవం సృష్టించింది. సుమారు గంట పాటు కురిసిన వర్షానికి చెట్లు పడిపోవడంతో పాటు గ్రామానికి చెందిన తీగల సంపత్ రావు అనే రైతు ఇంటి మరుగు దొడ్డిపై తాటి చెట్టు కూలిపోవడంతో పై కప్పు ధ్వసమైంది. అదే సమయంలో కుటుంబ సభ్యులు బయటికి వచ్చినా పెద్ద ప్రమాదం జరిగేది. అలాగే గంప సమ్మయ్య అనే నిరుపేద కూలీకి చెందిన ఇంటి పై ఉన్న రేకులు కొట్టుకుపోయి పూర్తిగా ధ్వంసమైంది. దీనితో ఆయన కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇదిలా ఉంటే లక్ష్మీదేవిపేట గ్రామంలోని సబ్ స్టేషన్ సమీపంలో బూర్గుపేట ఫీడర్‌కు చెందిన విద్యుత్ స్తంభం ప్రక్కనే ఉన్న విద్యుత్ లైన్‌పై పడటంతో రాత్రంతా కరంటు లేక అంధకారంలో ప్రజలు గడిపారు. కరంటు ఏఈ సురేష్ ఆధ్వర్యంలో లైన్ ఇన్స్‌పెక్టర్ సమ్మిరెడ్డి పోల్ మరమ్మతు చేపట్టి కరంటు లైన్‌ను పునరుద్ధరించారు.

## సిఎం కేసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

### మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్



**వెంకటాపూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** సిఎం కేసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గ్రామ ఇంచార్జ్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదేశంతో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి పర్యవేక్షణలో వెంకటాపూర్ మండలంలోని పట్వారిపల్లెలో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ జెండా పండుగకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జెండాను గ్రామ కమిటీ అధ్యక్షులు గండ్ల రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ త్యాగాల పునాదుల మీద సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో 70 ఏండ్లు వెనక్కి వెళ్లిన తెలంగాణ అభివృద్ధి

**- సీఎల్పీనేత భట్టివిక్రమార్క**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏండ్లు వెనక్కి వెళ్లిందని సీఎల్పినేత భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ చేస్తానని తెలంగాణ సంపదను దోచుకుంటున్న కేసిఆర్ కుటుంబం ప్రభుత్వ పెద్దలన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు పంపిణి చేసిన అసైన్డ్ భూములను తిరిగి వెనక్కి తీసుకోవడం బాదాకరమన్నారు. అధికారంలోకి రాగానే మూడు ఎకరాల భూమి పంపిణి చేస్తామని గత ప్రభుత్వాలు ఇచ్చిన భూమిని తీసుకుకోవడం సిగ్గుచేటన్నారు. దరణి తీసుకొచ్చిన భూములను దొరలకు అప్పగించే కార్యక్రమం నిర్వహిస్తున్న కేసిఆర్ అని అన్నారు. డబ్బా ఇండ్లు వద్దని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఏ



ఊర్లో కూడా ఇల్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ఉద్యోగ నోటిఫికేషన్లు లేక లేక వేసి పేపర్లీకేజి చేసి విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలకు మాయమాటలు చెబుతూ దేశం మీద పడి దోపిడి చేయడానికి టిఆర్ఎస్ పార్టీని మార్చిన సీఎం కేసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించుకోకుంటే మన సమస్యలు పరిష్కారం కావన్నారు.

# మహబూబాబాద్ డీడీ తనయుడు బలవన్మరణం

**-తల్లడిల్లిన తల్లి,తండ్రి, గ్రామస్తులు, గిరిజనులు**

**-చేతికందిన పెద్ద కొడుకు ఆత్మహ్యతకు ప్పాలడే కడుపుశోకం పెట్టెను**

**-డీడీ కుటుంబాన్ని పరామర్శించిన రెండు జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఏ పీవో**

**-యువత ప్రతిభవంతులుగా ఎదిగి ఆదర్శంగా నిలవాలి**

**-మృతుడి కుటుంబాన్ని పలు రాజకీయ నాయకులు, గిరిజన సంఘాల పరామర్శ**

తాడ్వాయి, ప్రభాతవార్త :





మహబూబాబాద్ డీ.డీ తనయుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉద్ధంతం. ఉన్నత చదువులు చదివిన మంకిడి ప్రదీప్ ప్రతిభవంతుడిగా ఎదిగాడు. మృతుడి తండ్రి గిరిజన సంక్షేమ శాఖలో డీడీగా మహబూబాబాద్ జిల్లాలోనే పనిచేస్తున్నారు. హన్మకొండలో నివాసం ఉంటున్నారు. కుటుంబంలోని వారంతా విద్యావంతులు కాగా .. తల్లి గృహిణిగా స్థిరపడింది. కాగా ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నత విద్యావంతులుగా ఎదిగారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నారు. ఉన్నట్టుండి ఆదివారం సాయంత్రం తండ్రి, మృతిని తల్లి, సోదరి, సోదరుడు భోజనం చేసి నిద్రపోయాడు. మరుసటి రోజైనా సోమవారం ఉదయం భోజనం చేసేందుకు డైనింగ్ హాల్లోకి చిన్నకుమారుడు, కూతురు తల్లిదండ్రి వచ్చారు. పెద్ద కుమారుడు రాకపోవడంతో గది తలుపులు గట్టిగా ఉండగా తలుపులు బలవంతంగా నెట్టి గదిలో చూశారు. కింది భాగంలో ప్రదీప్ ఎక్కడ కనిపించగా పోగా అటుకుభాగంలో ఫ్యాన్కు ఉరివేసుకుని ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడుతున్నాడు. కిందకు దింపి పరిశీలించగా అప్పటికే ప్రాణం పోయి మృతిచెందాడు. చేతికందిన కుమారుడు మృతిచెందడం తల్లిదండ్రి, సోదరి సోదరులు గుండెలు పగిలే విధంగా రోధించారు. మృతదేహాన్ని తాడ్వాయి మండలం నర్సాపురం స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ కలెక్టర్ శశాంత్, ఐటిడిఏ పీవో అంకిత్, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య, నర్సాపూర్ గ్రామాన్ని సందర్శించారు. డీ.డీ కుటుంబసభ్యులను పరామర్శించి మృతుడికి నివాళులు అర్పించారు. ఏ విధంగా చనిపోయాడని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా గుండెలు పగిలేలా రోధిస్తున్న మృతుని తల్లిదండ్రులను ఓదర్చారు. ఈ సంఘటన తెలియడంతో చుట్టుపక్కల గ్రామాల వారు, గిరిజన సంఘం నాయకులు పలు గ్రామాల సర్పంచ్లు హాజరయ్యారు. రెండు జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఏ పీవో అంకిత్ మాట్లాడుతూ .. యువకులు ప్రతిభవంతులుగా ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నెరవేర్చాలని సూచించారు. మంకిడి ప్రదీప్ వలె ఆత్మహ్యాత చేసుకుంటే దేశానికి ఆదర్శంగా ఎవరుంటారని, తన పిల్లలు భాగా చదువుకుని దేశానికి ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులు ఎన్నో కలలు కంటారని అన్నారు. మంకిడి ప్రదీప్ ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. అంత్యక్రియల్లో కలెక్టర్లతో పాటు తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, జడ్పీవైస్చైర్పర్సన్ బడే నాగజ్యోతి, డీసీసీబీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు రాజశ్రీ, గిరిజన ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్, గిరిజన సంక్షేమ పరిషత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంకిడి బుచ్చయ్య, పలు ఉపాధ్యాయ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల ప్రజలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

**-నిరుపేదలకు సేవ చేయడానికి ఫౌండేషన్ స్థాపించాం**

**-వ్యవస్థాపకుడు పులి దేవేందర్**

చిట్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని జూకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి, పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న నిరుపేద మెరిట్ విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల పుస్తకాలను పాఠశాలను ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు మారం స్వరూప ద్వారా అందించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ తెలిపారు. ప్రధానంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ 'విద్య వైద్యం' నిరుపేద కుటుంబాలకి అధికంగా చేయూత ఇవ్వడం జరగుతుందని దేవేందర్ తెలిపారు. ఇందుకోసం ఫౌండేషన్ సభ్యులు ప్రతి నెల తమకి తోచిన సహాయం అందిస్తున్నారని చెప్పారు. ఈఫౌండేషన్లో రాష్ట్ర వ్యాప్తంగా సభ్యులు ఉన్నారని పాఠశాల ఉపాధ్యాయులు ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు మారం స్వరూప తెలిపారు. భవిష్యత్లో నిరుపేద విద్యార్థుల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఓ.చంద్రశేఖర్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్లో స్థిరపడి మీలాంటి పేద విద్యార్థులకు సేవ చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటీసీ జంబుల తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, మమత, స్వరూప. వీణావాణీ, మాధవి, రంజిత్, రఫీ,యోగానంద, చారి, సాంబారాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్లీనరీలో తూర్పు ఎమ్మెల్యే మార్క్

**- సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న ఓరుగల్లు ప్లీనరి వేదిక**

**- పసందైన వంటకాలతో రేపటి ప్లీనరికి స్టాల్స్ ఏర్పాటు**

**- ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ప్లీనరి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే వేదిక, లైటింగ్స్, ప్రాంగణంలో టెంట్స్, భోజన శాల, ఇతర ఏర్పాట్లు పూర్తి కావస్తుండగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి బృందం సోమవారం దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గుండెటి నరేందర్, గందె నవీన్కల్పన, చింతాకుల అనిల్, ముష్కమల్ల అరుణా సుధాకర్, జడ్ఆర్సిసి మెంబర్ సునిల్, ఎనుమాముల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమికి రమేష్బాబు, కూడా చైర్మన్ మోడెం ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ సంజయ్బాబు, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, ఆర్డిఏ మెంబర్ గోరంటాల మనోహర్, మెడిద మధు, ఇతర ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేతో పాటు ఏర్పాట్లను పరిశీలించారు.



# కబ్జాలకు గురి అవుతున్న మా భూములను కాపాడండి

### కలెక్టర్ కు దళిత అసైన్డ్ ధారుల విన్నపం

### కబ్జాదారులపై చర్యలు తీసుకోని వినతిపత్రం అందజేత



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 25:**
హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట శివారులోని సుబ్బాయపల్లి గ్రామంలో సర్వే నెంబరు 190 లోని దళితులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను రియల్ ఎస్టేట్ భూ భకసురులు కబ్జా చేస్తున్నారని, ఇట్టి భూములను కాపాడాలని డిడిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దళిత కుటుంబాలకు పంపిణీ చేసిన 13 ఎకరాల 26 గుంటల భూమిని కొరదరు స్థానిక భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి పక్కనే ఇతర సర్వే నెంబర్లను చూపిస్తూ 190 సర్వే నెంబర్లోని అసైన్డ్ భూమిలో చోరబడి బినామి పేర్లతో అక్రమించుకోని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. దినిపై సమగ్ర విచారణ జరిపి భూ కబ్జాధారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుతో సంబంధిత చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు బిక్షపతి, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, అసైన్డ్ భూ బాధితులు నందిపాక ఇస్తారి, మేకల బాగ్య, నందిపాక పరంజ్యోతి, సందెల మార్త, సంపత్, రాజు, జ్యోతి , రాధ, రవిందర్, శ్రీనివాస్ సారంగపాణి, యాదగిరి, రవి, దేవిక, రేణ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్లీనరి విజయవంతం

### ఉద్యమ ఉద్వేగంగా గులాబి జెండా ఆవిష్కరణ

### ఎన్నికల సమర శంఖం పూరించిన తూర్పు ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్ల తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ ప్లీనరి సమావేశం ఓసిటిలో ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటిగా సభస్థలిపై ఎన్నికల సమరశంకం పూరించి ప్రత్యర్దుల గుండెల్లో గుబులు పుట్టించారు. అనంతరం తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అధ్యక్షతన తెలంగాణ తల్లి, తెలంగాణ రాష్ట్ర సిద్దాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్‌సార్ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆ సమయంలో ప్రాంగణమంతా ఒక్కసారిగా జై తెలంగాణ నినాదాలతో వేదిక ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్తేజ పరిచిన ఉద్యమకారుల ప్రజాప్రతినిధుల ప్రసంగాలు ఊర్రూతలూగించిన కళాకారుల ప్రదర్శనలు ఆటపాటలు, తెంగాణ దూందాంతో ఊర్రుతలూగించారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానాలు, కోలాహలంతో సభాస్థలి కిటకిటలాడాయి. డిజిటల్ వేదిక సర్వాంగా సుందరంగా అలంకరించిన వేదికకు ఇరువైపుల కేసిఆర్, కేటిఆర్ నిలువెత్తు కటౌట్‌లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కటౌట్‌లతో వేదిక ఏర్పాటు చేసిన తీరు చూపరులను ఆకర్షించింది. మొట్టమొదటగా ఉదయం డివిజన్లలో స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జెండా పండుగ సందర్భంగా బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి శ్రేణులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ప్లీనరి ఏర్పాటు చేసిన ఓ సిటి



ప్రాంతానికి తరలి వచ్చారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో ఉన్న డివిజన్ల రహదారులన్ని ప్లీనరి వైపే మొగ్గుచూపారు. సభస్థలిని పాండాలతో సువిశాలంగా ఏర్పాటు చేసిన ప్రాంగణం 32 రకాల రుచికరమైన వంటకాలతో భోజనశాల గుమ గుమలాడింది. ప్రతినిధులు ప్లీనరికి చేరుకోగానే వెల్‌కమ్ డ్రింక్‌గా రాగి జావను అందజేయగా వేసవికి చల్లగి మజ్జిగ ప్యాకెట్లు విరివిగా సరఫరా చేసి విచ్చేసిన వారికి సౌకల సౌకర్యాలకు ఎమ్మెల్యే తీసుకున్న కార్యచరణ విజయవంతమైంది. అదేవిధంగా ప్రతిపాధనలు, తీర్మాణాలు అనే చర్చ కార్యక్రమం ప్రారంభంలోనే వ్యసాయ రంగం ఒక పరిశీలన అనే అంశంపై కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామితితో పాటు పలువురు ఉద్యమకారులు, మహిళా కార్పొరేటర్లు అద్భుతంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్‌రావు, డిప్యూటి మేయర్ రిజ్వానాషామీం మసూద్, కార్పొరేటర్లు, చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రముఖ వ్యాపార సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వాహణ వ్యవస్థ పటిష్టంగా జరగాలి



### నగర మేయర్ గుండుసుధారాణి

**పోచమ్మమైదాన్- వరంగల్:**
గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా ప్రతి రోజు పారిశుద్ధ్యం పటిష్టంగా జరగుటకు అంఖిత భావంతో విధులు నిర్వర్తించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ చాంబర్‌లో పర్యావరణ ఇంజనీరింగ్ ప్రజారోగ్య అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని పారిశుద్ధ్యం స్వచ్ఛ ఆటోలు, వాహనాల పనితీరును సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహానగరాన్ని గార్జెజి ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడానికి సమిష్టి కృషి అవసరమని అందుకుగాను పర్యావరణ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఇన్‌స్పెక్టర్లు, సానిటరీ సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పారిశుద్ధ్య కార్మికులపై జవాన్ల, సారిటపరి ఇన్స్పెక్టర్లు నిత్యం పర్యవేక్షించి పారిశుద్ధ్యం సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ కృష్ణారావు, సీఎం హెచ్‌వోడా. రాజేషన, ఈఈ. సంజయ్‌కుమార్, సానిటరీ సూపర్‌వైజర్లు సాంబ్య, భాస్కర్, సానిటరి ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జెసి సంధ్యారాణి

### నెలాఖరులోగా అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 25:**
మండల పరిధిలో వరి కొనుగోలు కేంద్రాలను హనుమకొండ జాయింట్ కలెక్టర్ సంధ్యారణి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా డిసిఒ నాగేశ్వర్ డిటి కృష్ణ హాజరయ్యారు మంగళవారం రోజున కెత్తపల్లి ముల్కనూర్ మల్లారం గ్రామాలలో వరి కొనగోలు కేంద్రాలు ప్రారంభించిన అనంతరం జేసి మాట్లాడుతూ హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భీమాదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ ధర్మసాగర్ మండలాల్లో 164 వరి కొనుగోలు కేంద్రాలకు 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని నెల ఆఖరిలోగా మిగతావి పరకాలలో కేంద్రాలు ప్రారంభించామని అన్నారు.

రెండు లక్షల 85000 క్వింటాల ధాన్యం సేకరించడం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్



జెడ్పిటిసి వంగ రవి ఎంపీడీవో ఎల్ భాస్కర్ బ్యాంకు మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మల్లారం సర్పంచ్ రాజిరెడ్డి ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు మేకల లాజరస్ దార్నా శ్రీనివాస్ రైతులు జాలి ప్రమోద్ రెడ్డి డాక్టర్ యదుల్లాపురం తిరుపతి తదితరులు పాల్గోన్నారు.




# భారాస ప్లీనరీ సభకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

### గ్రామ గ్రామాన రెపరెపలాడిన గూలాబీ జెండా



**ఐనవోలు, ఏప్రిల్25, ప్రభాతవార్త**
నియోజకవర్గ స్దాయి బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు నిర్వహించాలని సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ ఆదేశాసానురం ఎమ్మెల్యే అరూరి రమేష్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సూచనల మేరకు ఐనవోలు మండలంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు వర్దన్నపేట పట్టణంలో నిర్వహించిన పార్టీ ప్లీనరీ సభకు గూలాబీ రంగు దుస్తువులు ధరించి తరలివెళ్లారు. పున్నేలు క్రాస్ రోడ్డు వద్ద ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలసి డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బిఆర్ఎస్ జెండాను ఎగరవేసి జై తెలంగాణ కేసీఆర్ నాయకత్వం వర్దిల్లాలంటూ నినాదాలు చేశారు. ముందుగా గ్రామ గ్రామాన పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, స్తానిక ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, నాయకులు పల్లకొండ సురేష్, సింగారపు భాస్కర్, కొమలత, రామిండ్ల స్వప్న, దుప్పెల్లి కొమురయ్య, గూబ అరుణ ˉ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ సామాజిక కార్యకర్తకు దక్కిన గౌరవం

### తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫిసర్‌గా ఆదిత్య సాయి

**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 25:**



దేశాల మధ్య విశ్వ శాంతిని నెలకొల్పుతూ సమాజ సేవను ధ్యేయంగా ప్రాంతాల మధ్య శాంతిని కోరుతూ సమాజంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ సుస్థిరతను పెంపొందిస్తూ ముందుకు నడుస్తున్న సంస్థ సార్క్ నేషన్స్ ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్. అందులో భాగంగా హైదరాబాద్ లో జరిగిన సార్క్ నేషన్స్ ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ అసోసియషన్ వారు ఏర్పాటుచేసిన సమావేశానికి నేషనల్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది హాజరై రాజ్యాంగం దాని ఆవశ్యకత ప్రజలు ప్రభుత్వాలు అనే అంశంపై విలేకరుల సమావేశంలో సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం వరంగల్ జిల్లా హంటర్ రోడ్డు ప్రాంతానికి కొల్లూరి ఆదిత్య సాయిని సార్క్ నేషన్ ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ వారు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (ప్రో)గా నియమించారు. చట్టం మీద అవగాహన, ప్రజాస్వామ్య పరిరక్షణ మా ధ్యేయం, ఇంటింటికి రాజ్యాంగం పంపిణీ చేయడం, ఓటు విలువను ప్రతి ఒక్కరికి తెలియ జేయడం కోసం అనేక సెమినార్లను నెలకొల్పోవడంతో అభాగ్యులకు అనాధలకు దిక్కులేని వారికి న్యాయ సహాయం కోసం వేచి చూస్తున్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలను అందిచడమే మా లక్ష్యం అని ఆదిత్య సాయి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండి చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించే దిశగా ఆలోచిస్తూ నిరంతరం సోషల్ మీడియాలోనే, కాకుండా ప్రత్యక్షంగా సమాజ సేవా చేస్తూ అనేక ప్రజా సమస్యలపై స్పందించి పోరాటానికి దిగుతున్న యువ న్యాయవాదికి స్వచ్ఛందగా ఈ పదవిని ఇవ్వడం సంతోషమని ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చీర భరత్ కుమార్, తెలంగాణ కన్వీనర్ రాజేందర్, రీజేనల్ చైర్మన్ కొంగర అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంటనష్ట వివరాలు నివేదిక సిద్ధం చేయండి

### -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇటీవల కురిసిన వడగండ్ల వాన నేపథ్యంలో జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు పంటనష్ట వివరాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, వడగండ్ల వాన ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న మామిడి వరి ఇతర పంటల వివరాలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ రెవెన్యూశాఖ అధికారులు సర్వే నిర్వహించి నివేదిక తయారు చేసి మే రెండులోగా పంపాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో బచ్చన్నపేట, రఘునాథపల్లి, జనగామ మూడు మండలాల్లో అధిక ప్రభావం ఉందని, ఎక్కువ శాతం వరి నష్టపోయిందని వెంటనే సంబంధిత సిబ్బందిని రంగంలోకి దింపి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరుగుతుందని వారికి మనోధైర్యం కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నిర్ణీత సమయంలోగా నివేదికను సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్యాడీ సెంటర్లలో ఇప్పటికే సూచించిన ప్రకారం అన్ని సిద్ధంగా ఉంచాలని ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి తరలించాలని కొనుగోలు చేసేందుకు నియమించిన అధికారులు ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నివేదికలు సమర్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కంట్రోల్‌రూమ్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, డీసీఎస్ఓ రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, ఎంపీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌గౌడ్, జిల్లా పశువైద్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ తకుమార్, అధికారి మన్సూరి, ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ధాన్యంకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**

కంచపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చీమలపాటి రవీందర్ తెలిపారు. సోమవారం మండలంలోని మేకలగట్టు, మండలగూడెం, ఖిలాషాపురం, ఎంబీ తండా, కుసుంభాయి తండా, గోవర్ధనగిరి గ్రామాలలో యాసంగి పంట వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా పీఏసీఎస్ చైర్మన్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ ఏగ్రేడ్ ధాన్యంకు రూ.2060, కామన్‌గ్రేడ్ ధాన్యంకు రూ.2040 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులు దళారుల చేతిలో నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మూడ్‌ధర్మ, సీఈవో వంగ శ్రీనివాస్, కంచనపల్లి పీఏసీఎస్ డైరెక్టర్లు కావటి భాస్కర్, ఇల్లందుల రవి, చల్ల దామోదర్‌రెడ్డి, ఏఈవోలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**బచ్చన్నపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండలకేంద్రంతోపాటు మండలంలోని బసిరెడ్డిపల్లి, కొడ్వటూరు, కేశిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయాగ్రామాల సర్పంచ్‌లు గంగం సతీష్‌రెడ్డి, మల్లవరం దివ్య, పర్శరాములు, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ అధ్యక్షతన ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి, ఏపీఎం మురహరిలతో కలిసి ధాన్యం కొనుగొలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చే రైతులు ఇబ్బందులు పడకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి మద్దతుధర పొందాలన్నారు. హమాలీలు సకాలంలో అందుబాటులో ఉండి ధాన్యంను ఎప్పటికప్పుడు లారీల్లో లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో కర్ణాల వేణుగోపాల్, మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు కృష్ణంరాజు, గుర్రపు బాలరాజు, సిద్ధిరాంరెడ్డి, శేఖర్‌రెడినడ, సిద్దులు, మల్లారెడ్డి, బుచ్చయ్య, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, ఉపేందర్‌రెడ్డి, అజీం, మహేష్, విజయభాస్కర్, రమ్య, సీసీలు విజయలక్ష్మీ, సత్యనారాయణ, సీఏ రాజు, సిద్ధార్థ, మాధవి, నర్సింహులు, గంగం వాణి కమిటీ సభ్యులు వంగపల్లి కల్పన, సంతోష, సిద్దినర్సమ్మ, లక్ష్మీ, భాగ్య, కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



**పాలకుర్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఐకేపీ పీఎస్ సీఎస్ తొర్రూరు సొసైటీల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పెద్దతండా బి తీగారం, లక్ష్మీనారాయణపురం, బమ్మెర, రాఘవాపురం, గోపాలపురం అయ్యంగారి పల్లి, తిరుమలగిరి, కోతులబాద్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఏగ్రేడ్ ధాన్యంకు రూ.2060, కామన్‌గ్రేడ్ ధాన్యంకు రూ.2040 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.పాల్‌సింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జరుపుల మోజీ బాలునాయక్, పోగు రాజేశ్వరి శ్రీనివాస్, మల్యాల సరిత, పరుశరాములు, జలగం నాగభూషణం, శ్రీనివాస్, చెరుపల్లి రజిత, బక్క పుల్లయ్య, యాదమ్మ, పీఏసీఎస్ చైర్మన్ మైసిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎంపీటీసీలు బానోతు చత్రునాయక్, బెల్లిసోమయ్య, శారద, యాదగిరి, రైతు కోఆర్డినేటర్ ఏనుగు అంజయ్య, పీఎస్‌సీఎస్ కార్యదర్శి మాసంపల్లి రణధీర్, ఐకేపీ ఏపీఎం రమణాచారి, ఆయా గ్రామాల్లో ఉపసర్పంచ్‌లు సొసైటీ డైరెక్టర్లు, రైతు కోఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన పాముసూరు గ్రామప్రజలు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల వారు బోనాలను ఎత్తుకుని డప్పుచప్పుళ్లతో ఎల్లమ్మ గుడివద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి బోనాలు సమర్పించి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సర్పంచ్ కోతి రేణుక రాములు బోనం ఎత్తుకుని డప్పుచప్పుళ్ల నడుమ పుట్టమన్ను తీసుకొని వచ్చారు. ఈ వేడుకలో భాగంగా గ్రామస్తులతోపాటు వారి బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది. ఈసందర్భంగా సర్పంచ్ కోతిరేణుక రాములు, ఎంపీటీసీ ఇనుగాల రజిత రాజిరెడ్డి మాట్లాడుతూ ఐదుసంవత్సరాల ఒకసారి జరుపుకునే ఈ ఉత్సవాన్ని గ్రామంలో కులబేధాలు లేకుండా అన్నివర్గాల వారు కలిసి బోనాలతో ఎల్లమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. వేడుకలో గ్రామస్తులతోపాటు గ్రామానికి చేరుకున్న వారి బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవ కమిటీ బాధ్యులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్‌రెడినడ, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, పొన్న బీరయ్య, ఒగ్గురాజు, సామల సురేష్, బత్తిని అశోక్, ఎండి.అన్వర్, బొమ్మినేని సురేందర్, ఎస్‌కె. సలీం, బత్తిని శ్రీను, తాళ్లపల్లి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి

### -కేజీబీవీ ఎస్‌వో రేణుక



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**

మండలంలోని నమిలిగొండ గ్రామ శివారున గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కలాశాలలో స్పెషల్ ఆఫీసర్ రేణుక ఆధ్వర్యంలో సోమవారం పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఎస్‌వో రేణుక మాట్లాడుతూ వేసవి సెలవులు రావడంతో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ముఖ్యంగా ఎండలు మండిపోతున్నాయని, పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని, అపరిచితులను నమ్మరాదని సూచించారు. ఆంగ్ల భాషపై పట్టుసాధించుటకు రాబోయే విద్యాసంవత్సరంలో వారానికి ఒకరోజు విద్యార్థులకు జూమ్‌క్లాస్‌లు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా తమ కళాశాలలో మెరుగైన హాస్టల్ వసతితోపాటు అన్ని మౌళిక సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్పరేట్ పాఠవాలలో చదువుకునే స్థోమత లేని నిరుపేద విద్యార్థులను మొత్తంలో తమ పాఠశాల, కళాశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు రేణుక తెలియచేశారు. అనంతరం విద్యార్థుల మార్కుల ప్రగతి పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీజీసీజీటీఏ జనగామ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**- జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఎ.రవిప్రసాద్**

**- జిల్లా కార్యదర్శిగా ప్రొ.డాక్టరన కలువల శ్రీనివాస్**





**జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ యూనిట్ జనగామ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో టీజీసీజీటీఏ జనగామ జిల్లా అధ్యక్షులుగా ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎ.రవిప్రసాద్ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శిగా ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జనగామలో ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కలువల శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎలక్షన్ పరిశీలకులు డాక్టర్ డి.వెంకన్న తెలిపారు. ఎలెక్ట్ అయిన సంఘ బాధ్యులు డాక్టర్ రవిప్రసాద్, డాక్టర్ కలువల శ్రీనివాస్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతీ ఒక్క సభ్యుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని, సంఘాన్ని బలో పేతం చేయడానికి తమవంతు కృషి చేస్తామని, ఈనెల 30న జరగ బోయే టీజీసీజీటీఏ రాష్ట్ర ఎన్ని కలలో డాక్టర్ కె.సురేందర్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ సంఘం గెలుపుకోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. ఈసందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన పెద్దలు, టీజీసీజీటీఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ కె.సురేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎన్నికైన అభ్యర్థులకు స్థానిక ఏబీవీ డిగ్రీ కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య, ఏఓ సులేమాన్ అహ్మద్, కళాశాల టీజీసీజీటీఏ యూనిట్ బాధ్యులు పి.శైలజ, రాజేష్‌కుమార్, అధ్యాపకులు తూడి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అనగాని శ్రీనివాస్, డా.టి.కల్యాణి, గజవెల్లి ఈశ్వర్, సుపరింటెండెంట్ నళిని, మర్యాల శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొని ఎన్నికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

# టీడీపీ, కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి సున్నా..!

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
టీడీపీ, కాంగ్రెస్ హయాంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అభివృద్ధిలో సున్నా అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తన హయంలో నియోజకవర్గంలో ఆరు రిజర్వాయర్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున 125అడుగుల అంబేద్కర్ విగ్రహంతోపాటు సచివాలయానికి ఆయన పేరు పెట్టడం గర్వకారణం అన్నారు. అందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్‌కు కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. తనకు రాజకీయ జీవితం ఇచ్చిన స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గం తనకు దేవాలయమని, ప్రజలే దేవుళ్లని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి దళితబంధు ప్రవేశపెట్టిన దళిత దేవుడు సీఎం కేసీఆర్ అన్నారు. రెండవ విడత క్లస్టర్ మీటింగ్‌లు ఉంటాయని రాబోయే ఎన్నికల వరకు దున్నుడే దున్నుడని, ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అన్నారు. అందరి సహకారంతో ఈరోజు తాను ఈస్థాయిలో ఉన్నానని, ఊపిరి ఉన్నంత వరకు ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమారన, మాజీ ఎమ్మెల్యే బొనగిరి ఆరోగ్యం, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం.. మలేరియాను తరిమేద్దాం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని మలేరియాను నివారిద్దాం అని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ మండల ప్రజలను కోరారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, డాక్టర్ శ్రీతేజ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి కమలహాసన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది సమిష్టి బాధ్యత అని ఆయన తెలిపారు. తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు ఎలాంటి మలేరియా, డెంగీ వ్యాధుల బారిన పడకుండా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ బిక్కునాయక్, ల్యాబ్ టెక్నీషియన్ సంజయ్, విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి సహాయక నిధి నుంచి ఎకరానికి రూ.50వేలు ఇవ్వాలి

**జనగామ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాలో భారీగా కురిసిన వడగండ్ల వాన వలన వేలాది ఎకరాల్లో వరి, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు కోట్లాది రూపాయలు నష్టాలపాలయ్యారని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. జనగామ, బచ్చన్నపేట, నర్మెట, రఘునాథపల్లి,లింగాలఘణపురం మండలాల్లో వందలాది మంది రైతులు వడగండ్ల వాన వల్ల దెబ్బతిన్నారని, వర్షంలో ఒక్కగింజ లేకపోవడమే కాకుండా మామిడి తోటలు పూర్తిగా కాయలు రాలిపోయాయన్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద వ్యవసాయ మార్కెట్‌లో పోసిన ధాన్యం తడిసి ముద్దయ్యిందన్నారు. ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలు చేయకుండా జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి ఎకరాకు రూ.50వేలు తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## బిల్ట్ కార్మికుల దీక్షలు

**మంగపేట ఏప్రిల్25, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ కార్మికులు ఒక్క రోజు దీక్షను మంగళవారం ప్రారంభించారు. బిల్ట్ కార్మికులకు ప్రభుత్వం, యాజమాన్యం తీరని అన్యాయం చేసిందని, ఎన్‌సీఎల్‌టీ కోర్టు కూడా కార్మికులకు అన్యాయం చేసిందని ఈవిధంగా చూస్తూ పోతుంటే కార్మికులకు అన్యాయమే జరుగుతుందని దీక్షలో కూర్చున్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 9సంవత్సరాల క్రితం బిల్ట్‌ను మూసి వేసిన సమయంలో అటు యాజమాన్యం కానీ ప్రభుత్వం కానీ ఎటువంటి ప్రకటన చేయలేదని గత 9సంవత్సరాలుగా శాంతియుతంగా ఆంధోళనలు చేస్తుంటే కనీసం పట్టించుకుంది లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బిల్ట్ యాజ మాన వ్యం మెడలు వంచైనా కారి ్మకులకు న్యాయంచేయాలని



# పాలకుర్తి వార్త

## సమస్యలను పరిష్కరించాలి




**జఫర్‌గడ్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
రేషన్‌డీలర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమస్యల సాధనకోసం హన్మకొండలో నిర్వహించిన మండలంలోని రేషన్‌డీలర్లు తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్ సంఘం నాయకులు కృష్ణరాజ్, కమల్, కాల్‌రామ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యన్నవాగుపై బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి



**కొడకండ్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణ పనులు తక్షణమే పూర్తిచేయాలని మంత్రిని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బయ్యన్న వాగుపై కడుతున్న బ్రిడ్జి పనులు ఆగిపోవడం వల్ల ఏడునూతుల నర్సింగాపురం, రంగాపురం గ్రామాల ప్రజలు నిత్యం మండలకేంద్రానికి వ్యాపార అనేక ఇతర పనులకోసం వచ్చే వారు ముఖ్యంగా పాలకుర్తి మండలకేంద్రం నుంచి సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే బ్రిడ్జి పనులను పూర్తి చేయాల్సి ఉండగా ఈ బిడ్జి కాంట్రాక్టర్ చనిపోవడంతో నిర్మాణం పనులు ముందుకు సాగుతలేవని చెప్పడం జరుగుతుందని, వెంటనే మంత్రి చొరవ తీసుకుని మరో కాంట్రాక్టర్‌కు బ్రిడ్జి నిర్మాణం పనులు అప్పగించి అవుతాపురం నుంచి కొడకండ్ల వరకు పోవడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు రవీందర్, మండల యూత్ అధ్యక్షుడు వంశీకృష్ణ, మనోహర్, డైరెక్టర్ శ్రీనివాస్, భిక్షపతి రంగన్న, రాజు, నర్సింగాపురం తదితరులు పాల్గొన్నారు.

## సభకు తరలిన మండల రేషన్‌డీలర్లు

**పాలకుర్తి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**
రేషన్ డీలర్ల సమస్యల సాధనకోసం హన్మకొండలో నిర్వహించిన గౌరవ వేతనం సాధన సభకు మండలంలోని రేసన్‌డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తరలివెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ సభ నిర్వహించినట్లు సంఘం నాయకులు తెలిపారు. సాధన సభకు తరలివెళ్లిన వారిలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు బానోతు చత్రునాయక్, వర్కింగ్‌ప్రెసిడెంట్ కమ్మగాని రమేష్, డీలర్ల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నారాయణ, మధుసూదన్, యాకయ్య, కుమార్, పార్వతి, సోమేశ్వర్, రామస్వామి, బాబు ఆంజనేయులు, మదార్, రమేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

*భూపాలపల్లి, ఎప్రిల్25, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ, ఇంటర్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 250 మందికి గాను 221 మంది హాజరు కాగా ఇంటర్ రెండు పరీక్షా కేంద్రాల్లో 443 మంది విద్యార్ధులకు గాను 390 మంది విద్యార్ధులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్వాడ్‌లను ఏర్పాటు చేసి పకడ్బందిగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## కలెక్టర్‌ను కలసిన సింగరేణి డైరెక్టర్‌లు

*భూపాలపల్లి, ఎప్రిల్25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాను మంగళవారం సింగరేణి డైరెక్టర్ ఎన్ బలరాం, ఎన్‌వికే శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, ఎన్ వెంకటేశ్వర్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసారు. కేటికే ఓసీపీ 02, 03 ఉపరితల గనుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు భూసేకరణ ప్రక్రియ చాలా వరకు జరిగిందని, మిగిలిన భూసేకరణ పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరగా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ స్వర్ణలత, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఎండి ఇక్బాల్, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లకు బయపడం

*భూపాలపల్లిరూరల్, ఎప్రిల్25, ప్రభాతవార్త*

అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని వైఎస్సార్ టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. వైఎస్సార్ టీపీ అద్యక్షురాలు వైఎస్ షర్మిలను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉద్యమం చేస్తున్న షర్మిలను ఎందుకు అరెస్ట్ చేశారో తెలంగాణ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే స్వేచ్ఛ ఉన్నప్పటికి కేసిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంను తుంగలో తొక్కి కల్వకుంట్ల రాజ్యాంగంను అమలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని విమర్శలు చేసినంత మాత్రాన అక్రమంగా అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. మహిళల పట్ల ప్రభుత్వం, పోలీసులు అనుసరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, ఈ విషయంలో మహిళా కమీషన్ వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుకర్‌రెడ్డి, ఎడ్ల రమేష్, మోహన్‌క్రాంతి, నరేందర్, అర్జున్, సుధాకర్, తిరుపతి, నవీన్, రమేష్, దాసు, ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.



# బంగారు తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలి

### మేము నియోజక వర్గ సేవకులం

*భూపాలపల్లి, ఎప్రిల్25, ప్రభాతవార్త*



సీఎం కేసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కుందూర్‌పల్లి గ్రామంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్ నందు వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, జిల్లా బిఆర్ఎస్ అద్యక్షురాలు గండ్ర జ్యోతి అద్యక్షతన జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ ఎంపి పసునూటి దయాకర్, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, కార్యక్రమ ఇంచార్జీ మాజీ ఎంఎల్‌సి అరికెల నర్సిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, రైతు బందు సమితి జిల్లా అద్యక్షుడు హింగే మహేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, మండల అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ పతాకంను జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేయటం జరిగింది. పార్టీ ప్రతినిధుల సమావేశంలో 18 తీర్మాణాలు చేశారు. ఈనెల 27న నిర్వహించే బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లీనరీ సమావేశంలో సీఎం కేసిఆర్‌కు తీర్మాణ పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 ఏండ్ల క్రితం ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన టిఆర్ఎస్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి సాధించుకుందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంను బంగారు తెలంగాణ చేయాలని సీఎం కేసిఆర్ పని చేస్తున్నారని వెల్లడించారు. ఇప్పటికే 9 ఏండ్ల కేసిఆర్ పాలనలో అన్ని రంగాలకు చెందిన వారికి దేశంలో ఎక్కడ లేని విధంగా పధకాలను ప్రవేశపెట్టి లబ్ధి చేకూర్చటం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందనప్పటికి తెలంగాణ రాష్ట్రంను అన్ని రంగాల్లో ఏ రాష్ట్రంలో లేని విధంగా అగ్ర స్థానంలో నిలిపిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణలో అమలు జరుగుతున్న పధకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు సైతం అమలు చేయాలని ప్రతిపాదనలు చేస్తున్నాయని, దేశంలో ఎక్కడ లేని విధంగా పధకాల అమలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. 9 ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి సాధించినందున దేశ ప్రజలకు సైతం సంక్షేమ ఫలాలు అందాలని సీఎం కేసిఆర్ దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జాతీయ రాజకీయాల వైపు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సీఎం కేసిఆర్ విధానాలను స్వాగతిస్తున్నారని, రానున్నరోజులలో సీఎం కేసిఆర్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను తమ రాజకీయ స్వలాభం కోసం అదాని, అంబాని వంటి బడా పెట్టుబడి దారులకు తాకట్టు పెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. లాభాల బాటలో పయనిస్తున్న సింగరేణి పరిశ్రమను ప్రవేట్ పరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, సింగరేణిని ప్రవేట్ పరం చేయమని ప్రకటించిన ప్రధాని మోడీ బొగ్గు బ్లాకులను బహిరంగ వేలంలో అమ్మటానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కన్నతల్లి లాంటి సింగరేణి సంస్థను కాపాడటం కోసం సీఎం కేసిఆర్ సిద్దంగా ఉన్నారని వెల్లడించారు. పలుమార్లు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద, మద్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ సర్కార్‌ను సాగనంపాలని వారు కార్యకర్తలను కోరారు. భూపాలపల్లి నియోజక వర్గ స్థాయి ప్రతినిధుల సభకు వేలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

## ఊరు ఊరా బిఆర్ఎస్ జెండా పండుగ

*టేకుమట్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



టేకుమట్ల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ 22వ ఆవిర్భావము జరుగుపుకోవడము ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన జెండా ఎన్నో అవమానాలు భరించి కు ట్రలను చేదించి తెలంగాణ ప్రజలందరినీ ఒక్కతాటి మీదకి తెచ్చి స్వరాష్ట్రాన్ని సాధించిన జెండా గులాబి జెండా అన్ని వారు కోనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డిపేట గ్రామ సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక మల్లయ్య, సర్పంచులు పోన్నం కోమల చంద్రయ, పోలాల సరోత్తంరెడ్డి, ఉద్దమారి మహేష్, గునిగంటి మహేందర్, నందికొండ శోభరాణి, మహిపాల్‌రెడ్డి, నల్లబెల్లి రమా రవిందర్, గజ్జి సుజాత రమేష్, బిళ్ళకంటి ఉమేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిఆర్ఎస్ జండా పండుగ

*భూపాలపల్లిరూరల్, ఎప్రిల్25, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జండా పండుగను కన్నుల పండువగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు. మండంలోని గొర్లవీడు గ్రామంలో గ్రామ కమిటీ అద్యక్షుడు బండి శ్రీనివాస్ ఆద్వర్యంలో జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంకు ఎంపిపి మందలలావణ్యవిధ్యాసాగర్‌రెడ్డి, సర్పంచ్ తాటికంటి శంకరయ్య, మండల పార్టీ మాజీ అద్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ కౌటం లక్ష్మయ్య, గౌడ మహేష్, తెలంగాణ జాగృతి అద్యక్షుడు చిందం కిరణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, జిల్లా నాయకులు పినిగాని నర్సయ్య, పింగిలి రవీందర్‌రెడ్డి, గాజుల రవీందర్, మామిడి రాజ్‌కుమార్, వేల్పుల రాజబాబు, దుండ్ర మల్లేష్‌యాదవ్, లక్కాకుల శ్రీనివాస్, ముజాహిద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జండాను గ్రామ కమిటీ అద్యక్షుడు తాగంప కిరణ్ ఆవిష్కరించారు. మండలంలోని గుడాడుపల్లి గ్రామంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు ముఖ్య అతిధిగా హాజరు కాగా సర్పంచ్ ఉడుత లక్ష్మి ఐలయ్య, ఉప సర్పంచ్ తొడుపునూరి స్వప్నవెంకటేష్, గ్రామ కమిటి అద్యక్షుడు పసుల రమేష్ తదితరులు ఆద్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కొంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ కమిటీ అద్యక్షుడు మురారి మొగిలి, సర్పంచ్ కవితా దేవేందర్, యూత్ అద్యక్షుడు పైడాకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు. దూదేకులపల్లి గ్రామంలో సర్పంచ్ లావుడ్యా సరితరాజు, గ్రామ కమిటి అద్యక్షుడు అజ్మీర రమేష్, నాయకులు లక్కాకుల రాకేష్, అల్లాఉద్దీన్, గందం మహేష్, పింగిడి రవి తదితరుల ఆద్వర్యంలో జండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కమలాపురం గ్రామంలో నిర్వహించిన జండా పండుగ కార్యక్రమంలో గ్రామ కమిటీ అద్యక్షుడు గొస్కుల మల్లయ్య ఆవిష్కరించగా సర్పంచ్ బొండ్ల ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎండి శబానతై మూర్‌బేగం, ఎంపిటీసీ సముద్రాల దీపారాణి శ్రీనివాస్, నాయకులు పాలకుర్తి రఘుపతి, కొమ్మెర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 7 ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలన



మరిపెడ, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

తెలంగాణరాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2001ఏప్రిల్ 27న ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే అనేక రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ ప్లీనరి సమావేశాలకు ఆమె హాజరై మాట్లాడారు. ముందుగా బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. సిఎం కేసీఆర్ రైతుల పక్షపాతిగా అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి భారత దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. ప్లీనరీ సమావేశాలు విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకుల్లో చిన్నచిన్న మనస్పర్ధలను పక్కకు పెట్టి నాయకుని గెలుపుకోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేయాలన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌పార్టీ గెలుపుకు నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పిటిసి శారదరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, సొసైటి చైర్మన్ కుడితి మహేం



దర్‌రెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

కురవి, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డీలర్లజాక్ కమిటీ సలహాదారుడు పెనుగొండ వీరభద్రప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించే డీలర్ల జాక్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం కోసం డీలర్లు వరంగల్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లకు కనీస వేతనం అమలుచేయాలని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందని దానిని నెరవేర్చకపోవడంతో ఉమ్మడిజిల్లాల ఆధ్వర్యంలో వరంగల్‌లో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

## కాశిందేవిపేటలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

ములుగు, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) :

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాశిందేవిపేట గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు డా. అమర్ సింగ్ మంగళవారం బిఆర్ఎస్ జెండావిష్కరణ జరిగింది. బిఆర్ఎస్ పార్టీతో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకుపోతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సిఎం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందిస్తూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని తెలిపారు. జిల్లాలో ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ల ఆధ్వర్యంలో కేసిఆర్ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ దేవరనేని స్వామిరావు, రాజ హుస్సేన్, లయాకత్ అలి, అజారుద్దీన్, సదర్ లాల్, ఎండీ. అసీం అక్తర్, మంచ లక్ష్మయ్య, హరిసింగ్, చంద్రమొగిలి, నరసయ్య, సిరికొండ రవి, కార్యదర్శి గుండాల భాస్కర్, కుమార స్వామి, హకీం, రంజిత్, అంకుస్, వెంకటేశ్వర్ రావు, సంపత్, నర్సయ, వీరస్వామి, రఘునాథ్ రావు, సలెందర్ రావు రవి, సేవ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో డీఆర్వో రివ్యూ

ములుగు, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) :

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశం మేరకు 109-ములుగు నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, ములుగు డీఆర్వో కూతాటి రమాదేవి మంగళవారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగు క్వాలిఫైంగ్ తేదీలు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 వ తేదీల ఆధారంగా ఓటర్ల జాబితా సప్లిమెంట్ ముద్రణ గురించి, నియోజకవర్గంలోని ఫొటో సిమిలర్ ఎంట్రీస్ గురించి సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ బూత్ లెవల్ అధికారి కార్యాలయంలో గల ఓటరు జాబితాలో సరిచూసుకోవాలని తెలిపారు. ములుగు 109 బూత్ లెవల్ అధికారులంతా కొత్త బిఎల్ఓ అప్లికేషన్ 3.2 వెర్షన్ ప్లే స్టోర్ నుండి

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కురవి, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

భారత రాష్ట్రసమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మండలకేంద్రంతోపాటు మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని కందికొండ గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించాడు. ఆయన వెంట బండిమాధవయ్య, మహేష్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, బండి యతిరాజు, గాదె యుగేందర్, ఎస్ కె జాని, వెంకన్న, బండి వెంకన్న, మురళి, మల్లేష్ తదితరులు ఉన్నారు. కాగా మండలంలోని కంచర్లగూడెం గ్రామంలో గ్రామపార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఎలుకచెట్టు తండాలో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, రవినాయక్, సర్పంచ్ అమిరి, వార్డు మెంబర్లు వీరన్న, శ్రీను, భాస్కర్, నర్సన్, కిషన్, నాయకులు వీరన్న, ఫకీరా, కిషన్, మల్సూర్, బాలు, సుమన్, ఉపేందర్, రాజు, రవి, సుమన్, ప్రవీణ్, నరేష్, సురేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడన ఎర్రజెండాలు ఎగురవేయాలి



కురవి, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే రోజున వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక, కర్షక ఐక్యత చాటాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికరంగం విరోచిత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను, కార్పోరేట్ శక్తులకు దాసోహం అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక శక్తిని దోపిడి చేయడాన్ని ప్రతిఘటించడానికి కార్మికులు ఐకమత్యంగా మరో మేడే ఉద్యమాన్ని కొనసాగించడానికి మేడే సందర్భంగా వాడవాడలో ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక శక్తిని చాటాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, మండలకార్యదర్శి కరణం రాజన్న, నాయకులు ఉప్పలయ్య, సమ్మయ్య, రమేష్, వెంకన్న, నర్సింగం, గురవయ్య, మధుసూదన్‌రెడ్డి, వెంకన్న, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడేను ఘనంగా నిర్వహించాలి



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గ్రామగ్రామాన ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక ఐక్యతను చాటాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి తడబోయిన శ్రీశైలం పిలుపునిచ్చారు. మంగళవారం ఎండి ఉస్మాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కార్మిక రంగం విరోచిత పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారని దానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన వెల్ఫేర్‌స్కీం మరింత పటిష్టంగా అమలు చేయడం కోసం కృషిచేయాలన్నారు. కార్మికుల పెండింగ్ క్లైమ్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, గునిగంటి మోహన్, కోటేశ్వర్‌రావు, మురళి, వెంకన్న, మల్సూర్, యాదగిరి, నాగరాజు, సాయికుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఊరువాడ.. గులాబి జెండా పండుగ

-ప్రతి గ్రామంలో సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో భారతరాష్ట్రసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామగ్రామాన పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా గ్రామస్థాయి ముఖ్యనాయకులతోపాటు ప్రజాప్రతినిధులు, మండలస్థాయి నాయకులు వేడుకల్లో పాల్గొని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో గులాబిజెండాను మరోసారి ఎగురేస్తే ప్రతిగ్రామం సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి వెళ్లి చూసినా గులాబి జెండాలతో ప్రతి కార్యకర్త ఆనందోత్సవాల మధ్య పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు సమావేశాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా రహిత సమాజానికి కృషిచేయాలి



మరిపెడ, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

మలేరియా రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణ అమలు ద్వారా మలేరియాను జీరోస్థాయికి చేరుకోనడానికి అవకాశం ఉందన్నారు. మనం ఉండే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు కాలువ ఉండకుండా చూడాలన్నారు. జ్వరాలు వచ్చినప్పుడు పిహెచ్‌సికి వెళ్లి కర్త పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కోటేశ్వరి సూపర్‌వైజర్ కృష్ణ సుదర్శన్, రాజకుమారి, చక్రి, బివి రమణ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## నాట్య కళాకారిణికి ఘన సన్మానం



కురవి, ఏప్రిల్25, (ప్రభాతవార్త)

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రీయ నృత్యంతో అద్భుతమైన ప్రతిభ కనబర్చి అవార్డులు సాధించినందున తెలంగాణ బాలరత్న అవార్డు తో ఏటిటిఎస్ సమాఖ్య ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో సోమవారం ఘనంగా సత్కరించారు. అతిచిన్న వయసులోనే ఎంతో ఘనకీర్తిని సాంపాదించిందని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి జడ్జి బూర్గుల మధుసూదన్, బిసి కమిషన్ చైర్మన్ వాకులాభరణం, కృష్ణమోహన్, ఐఎఎస్ లక్ష్మీకాంతం, దైవజ్ఞశర్మ, కృష్ణకుమారి, సృజన్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామిని అమలు చేయాలి

**దంతాలపల్లి, ఏప్రిల్24, ప్రభాతవార్త**

గతంలో ప్రభుత్వం ఐకెపిలో పనిచేస్తున్న మహిళలకు ఇచ్చిన హామిని అమలు చేయాలని కోరుతూ గత వారం రోజులుగా మండలకేంద్రంలో వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. దానిలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని దీక్షా శిభిరంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. అనంతరం ఐకెపి జిల్లా కోర్డినేటర్ శామల సవ్య మాట్లాడుతూ.. ఐకెపిలో విదులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం



అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర విజయ, రమాతార, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా.. కూలీలకు గాయాలు

**దంతాలపల్లి, ఏప్రిల్24, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడి కూలీలకు గాయాలైన సంఘటన సోమవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మరిపెడ ప్రాంతం నుండి రోజువారిగా మిర్చితోట సేకరించడం కోసం ఆటోలో తొర్రూరు సమీపంలోని చింతపల్లికి పదిమంది మిర్చి కూలీలు ఆటోలో వెళ్తున్న క్రమంలో మండలకేంద్రానికి చేరుకోగానే ద్విచక్ర వాహనం అడ్డురాగా ఆటో డ్రైవర్ ఒక్కసారిగా బ్రెక్ వేయగా ఆటో బోల్తాపడింది. దీంతో పదిమంది కూలీలల్లో నలుగురికి గాయాలు కాగా వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ సంఘటనలో ఎవరికి



ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి

**తొర్రూరు రూరల్, ఏప్రిల్24, ప్రభాతవార్త**

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని మడిపల్లి శివారు పిజితండాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. తండాలోని దరావతన జవహర్‌లాల్‌కు చెందిన కాడెద్దు తుకారం వ్యవసాయ భూమిలో ఇటీవల కురిసిన గాలివానకు విద్యుత్ తీగెలు వేలాడుతుండగా మేతమేస్తున్న పశువులకు ప్రమాధవశాత్తు కాడేద్దుకు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తన ఎద్దు మృతిచెందిందని బాధితుడు వాపోయాడు. కాడెద్దు విలువ రూ.70వేలు



ఉంటుందని, ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారాన్ని అందజేయాలని కోరాడు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు రూరల్, ఏప్రిల్24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య అన్నారు. సోమవారం మండలంలోని పొలెపల్లి గ్రామంలో సర్పంచ్ పందుల యాకయ్యతో కలసి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వైద్యులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డు తీసుకొచ్చి కంటివెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకొని ఉచితంగా కళ్లద్దాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్, డాక్టర్ ఫాతిమా, పులి సోమయ్య, భాస్కర్, రవి, రఘుపతి, సోమలింగం,



రామస్వామి, మహేష్, దేవేంద్ర, నిర్మల, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టుమిషన్ సెంటర్ ప్రారంభం

**తొర్రూరు రూరల్, ఏప్రిల్24, ప్రభాతవార్త**

మండలంలోని అమ్మాపురం, నాంచారిమడూరు గ్రామంలో రెండవ విడుత ఉచిత కుట్టుమిషన్ సెంటర్‌ను సోమవారం జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ కార్యక్రమాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నళినినారాయణ్, ఏపిఎం ఉపేందర్, సిసిలు ఉమారాణిసాయిమల్లు, సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపిటిసిలు దొనుక ఉప్పలయ్య, ముద్దం విక్రమ్‌రెడ్డి, ఖానాపురం సర్పంచ్ సోమయ్య, శ్రీధర్, బీఆర్ఎస్



మండలపార్టీ అధ్యక్షుడు సీతారాములు, వీరేష్, ట్రైనర్ సరస్వతి, సిఎలు రాధిక, సరస్వతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాలలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మొగిలిరాజు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.60వేలు చెక్ సోమవారం స్థానిక ఉపసర్పంచ్ నరసింహులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొన్యాల మల్లారెడ్డి, స్థానిక వార్డు సభ్యులు కొన్యాల పరమేశ్వర్‌రెడ్డి, బాలా చారి,



మొగిలి వెంకటయ్య, కొల్లూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా పథకాన్ని తెలంగాణ రైతులకు అమలు చేసి ఉంటే ఈ నష్టాలు ఉండేవి కావని, కేసీఆర్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని బీజేపీ యాదాద్రిభువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల రైతులు రాష్ట్రంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ ఫసల్ భీమా అమలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్, ఏసీరెడ్డి రాజశేఖర్‌రెడ్డి గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బయని రాజు, సజ్జన మనోహర్, సొల్లేటి నరేష్, దోర్నాల హరీస్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మోత్కూరు ప్రభాతవార్త:**



పాలడుగు గ్రామంలో మచ్చగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల మార్కెట్‌ను గ్రామసర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులందరూ తమ ఆరుగాల కష్టార్జిత ధాన్యాన్ని రైతు మార్కెట్‌లో పోసి గిట్టుబాటు ధర పొందాలని, దళారుల వద్ద అమ్మి నష్టపోవొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సిహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కముల వీరయ్య, హమాలీ సంఘం అధ్యక్షులు మిడిదొడ్డి మల్లేష్, సీఈఓ నర్సిహ్మాచారి, రైతులు బొడిగే మచ్చగిరి, గంటేపాక బుచ్చిరాములు, పబ్బు హన్మయ్య, ముక్కెర్ల మహేష్, మర్రిపెల్లి ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి, ఎంపీటీసీ పెండెల భాతరమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఉప సర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి, వార్డు సభ్యులు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు, సోమిరెడ్డి కరుణ పురుషోత్తంరెడ్డి, గూడెపు రేవతి పరమేష్, కార్యదర్శి కృష్ణయ్య, ఆసుపత్రి సిబ్బంది రాజీవ్ హెల్త్ అసిస్టెంట్, పిహెచ్ఎన్ శారద, హెల్త్ అసిస్టెంట్ జానకిరాములు, రాని, విజయ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల్, కంటి డాక్టర్ భార్గవి, డాట ఎంట్రీ ఆపరేటర్ ఉమా మహేశ్వరి, గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు భూవమ్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ స్వాములకు ఆలయ కమిటి సన్మానం

**గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

హనుమాన్ మాలధారణ చేసి మండల దీక్షలో భాగంగా ఇటీవల ప్రముఖ పుణ్యక్షేంత్రం భద్రాచలం వరకు పాదయాత్ర నిర్వహించిన స్వామి వారిని దర్శించుకొని వచ్చిన హనుమాన్‌స్వాములకు గూడూరు సనాతన శివాలయ కమిటి ఆధ్వర్యంలో ఘనం సన్మానం చేసారు. ఈమేరకు సోమవారం శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటి చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు, భక్తమండలి సభ్యుల ఆధ్వర్యంలో పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన హనుమాన్ భక్తులకు శాలువాలు కప్పి సన్మానించారు. గూడూరు నుండి ఈనెల 17న భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లిన 15 మంది హనుమాన్ భక్తులు అక్కడ ఆలయంలో రాములవారిని దర్శించుకొని తిరిగి 20న గూడూరుకు చేరుకున్న విశయం తెలిసిందే. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములకు సన్మానంతో పాటు మధ్యాహ్న భిక్షను కూడా ఆలయ కమిటి



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురుస్వాములు బీరం శ్రీపాల్‌రెడ్డి, మేర్గు మల్లయ ్యగౌడ్, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి, ఆలయ కమిటి ప్రతినిధులు గాదె సాగర్, పెసరి శివ, గంప యుగంధర్, ఆలయ అర్చకుడు భానుప్రకాష్‌లతో పాటు జలగం కిషన్‌రావు, సిహెచ్ ఉప్పలయ్య, నూకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సమ్మెకు ఎమ్మార్పీఎస్ సంఘీభావం

**గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



గూడూరులో ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. కాగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్యమాదిగ ఆధ్వర్యంలో పలువురు ఆ సంఘ నాయకులు విఓఎల సమ్మె శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. వారితో పాటు శిబిరంలో బైఠాయించారు. విఓఎల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా పీరయ్యమాదిగ మాట్లాడుతూ డిమాండ్ చేసారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ధృష్టికి విఓఎల సమస్యలను తీసుకువెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

## బిఆర్‌ఎస్ జెండా పండుగను విజయవంతం చేయాలి

**వెంకటాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

బిఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదేశానుసారం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఈ నెల 25 న ఉదయం బిఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించనున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీను తెలిపారు. అంగరంగ వైభవంగా నిర్వహించే జెండా పండుగ ఆవిష్కరణ కార్యక్రమానికి గ్రామంలోని బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, రైతు సంఘాల నాయకులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. బిఆర్‌ఎస్ జెండా ఆవిష్కరించిన అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో బిఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధుల సభకు అందరు కలిసి వెళ్ళాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## రిటైర్డు ఆర్మీ సోల్జర్‌కు ఘన సన్మానం

**ములుగు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**



ములుగు మండలంలోని బరిగలపల్లి గ్రామంలోని రిటైర్డు ఆర్మీ సోల్జర్ వీరబోయిన రాజేందర్ దంపతులను గ్రామ సర్పంచ్ గరిగె శ్రీలత నర్సింగరావు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్వహణలో సహకరించడంతో పాటు, తమ ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పలువురికి ఆదర్శప్రాయుడయ్యారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో విద్యారు ్థల నమోదులో రాజేందర్ తనవంతుగా ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలోని గదిలో సుమారు రూ. 20 వేలు తమ స్వంత ఖర్చుతో పార్టీషన్ ఏర్పాటు చేయించి విద్యార్థులకు సౌకర్యం కల్పించారని అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన నిర్వహణకు అయ్యే ఖర్చును భరించారు. కాగా ఈ విద్యా సంవత్సరం తమ పిల్లలను ప్రాథమిక పాఠశాల చదువులు పూర్తి చేసుకున్నారని, హైస్కూల్ చదువులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరి ్పంచేందుకు సంకల్పించినట్లు హెచ్.ఎం తెలిపారు.

## పెన్షన్‌ను పెంచాలి

**ములుగు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో వికాలాంగుల మహాజన సోషలిస్టు రాజ్యాధికార చైతన్య కరపత్రం సోమవారం మంచోకు చంద్రమౌళి అధ్యక్షతన ఎంఎస్‌పి ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, మాదిగ దండోర జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగలు విష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 6 వేలు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ. 4 వేలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపుకు అవసరమైతే పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో విహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి కొడారి సాంబయ్య మాదిగ, ఎంఎస్‌పి ములుగు జిల్లా నాయకులు కల్లెపల్లి రమేష్ మాదిగ, ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు దేవేందర్ యాదవ్, మండల అధ్యక్షులు బెజ్జంకి రాధ, నాయకులు కృష్ణ మహాజన్, వేణు, యాంపాటి శ్రీనుపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన అమ్మ కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని కుమారుడు అమ్మ కుమారస్వామిని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు పరామర్శించి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో బిజెపి నాయకులు ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, పొగాకు

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

**దుగ్గొండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తుందని డా.కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రామిక ఆరోగ్య కేంద్రంలో సోమారం గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా అందుబాటులో ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, కేసిఆర్ కిట్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇవో సాంబయ్య, పిహెచ్‌ఎన్‌మేరి, స్టాఫ్ నర్సు సబిత, నరేష్, ఏఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**దుగ్గొండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన పొగుకు కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి క్వింటా బియ్యం అందజేశారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూస రమేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రశాంత్, మండల యూత్ నాయకులు పర్లపల్లి ప్రతాప్, వార్డు మెంబర్ గైని మాధవి మురళి, బైగాని రఘురామ్‌ప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలి

**నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



పట్టణంలోని కాకతీయ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్కూల్ స్థలాన్ని కాపాడాలని ఎబివిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఎబివిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలోని తొమ్మిది వార్డుల్లో గల మూతపడిన ప్రభుత్వ పాఠశాలభూమి కబ్జా నుండి నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు కాకతీయ నగర్ కాలనీలో పిల్లులు లేరు అనేక కారణం చేత అక్కడ ప్రాథమిక పాటశాలను 15 సంవత్సరాల క్రితం మూసి వేయడం జరిగింది. ఆ పాఠశాలల క్రింద సుమారు 20 గుంటల భూమి ఉంది. మా బూమి నర్సంపేట నుండి నెక్కొండకి వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉండడంతో ఆ భూమి దర విపరీతంగా పెరగడంతో కోట్లు వస్తాయి. అనే ఆశతో ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆ కాలనీకి చెందిన ఒక వ్యక్తి. ఆ వ్యక్తికి పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు రెవిన్యూ అధికారులు. ఎందుకంటే అక్కడ పాఠశాలతో పాటు ఇల్లు ఉన్నా కూడా రెవిన్యూ అధికారులు తనకు పట్టా జారీ చేయడంతో దానినే ఆసరాగా చేసుకొని ఆ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. అక్కడ చదువుకునే నిరుపేద పిల్లలు ఉన్నత చదువుల కోసం ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తూ ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి మరలా అక్కడ పాఠశాలను తెరిపిస్తే ఆ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుందని అదేవిధంగా ముందు ముందు విద్యార్థుల అవసరాల కోసం ఉపయోగపడుతుంది. కాబట్టి ఆ భూమిని కాపాడు ప్రయత్నాలు చేయాలని కోరుకుంటున్నాం. ఒక పక్క ఆ భూమికి రైతుబంధు డబ్బులు తీసుకుంటూ మరోపక్క ఆ భూమిని కబాన చేయాలనే ప్రయత్నాలు చేస్తున్న ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోగలరన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, ప్రసాద్, రాజేందర్, మురళి, వంశీ, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు మాయం

**గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

గురుకులానికి సంబంధించిన నిత్యావసర సరుకులను సిబ్బంది అక్రమంగా తమవెంట తీసుకువెళ్లిన సంఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గిరిజన బాలికల గురుకులంలో సోమవారం సాయంత్రం జరిగినట్లు తెలిసింది. ప్రభుత్వ విద్యా సంస్థలకు సోమవారం నుండి వేసవి సెలవులు ఇవ్వడంతో చివరి పనిదినం నాడు గురుకులంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. గురుకులం మూసివేసే సమయంలో సిబ్బంది కొంతమంది తమవెంట గురుకులానికి చెందిన నిత్యావసర సరుకులను తమ వెంట తీసుకువెళుతున్నట్లు గమనించిన స్థానిక యువకులు అడ్డుకున్నట్లు తెలిసింది. అక్కడున్నవారే ఈ సమాచారాన్ని స్థానిక యువకులకు చేరవేసిన క్రమంలో పలువురు గురుకులం వద్దకు చేరుకొని సిబ్బందిని నిలదీసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా వీరి మధ్య కొంత వాగ్వివాదం కూడా జరిగినట్లు సమాచారం. కాగా అప్పటికే కొందరు సరుకులు తీసుకొని వెళ్లినట్లు చెపుతుండగా యువకులు అడ్డుకున్న తర్వాత కొంతమంది సరుకులు గురుకులం వద్దనే వదిలి వెళ్లినట్లు సమాచారం. అయితే ఈ సంఘటనపై జిల్లా విదా ్యశాఖాధికారికి కూడా చరవాణి ద్వారా ఫిర్యాదు చేసినట్లు అక్కడి యువకులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ వ్యవహారానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా అదేరోజు రాత్రి సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టాయి. అధికారులు విచారణ జరిపితే పూర్తి వివరాలు బయటకు వస్తాయని గ్రామ యువకులు కోరుతున్నారు.

## ఐకెపి సోసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 24:**

మండలంలోని కోతుల నడుమ దండేపల్లి దామెర చింతలపల్లి తదితర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపీపీ మేకల స్వప్న ముఖ్య అతిథులుగా హాజరై కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరగకుండా రైతులు ధాన్నాన్ని ఆరబెట్టి కాంటకు వేయాలని రైంతులకు భారదాన్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగడ నగేష్, ఎంపీటీసీల పోరమ్ అధ్యక్షులు కడారి రాజు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, ఐకీపీ కోఆర్డినేటర్ ఆంబాల రవీందర్, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజకుమార్, ఏఈఓ కళ్యాణి, ఐకెపి సిబ్బంది మహిళా సిఎలు సొసైటతీ బ్యాంక్ డైరెక్టర్లు బరీదుల రాజిరెడ్డి సమ్మయ్య రైతులు కూలీలు తదితరులు ఉన్నారు.

## పోపా రాష్ట్ర అధ్యక్షునిగా శామంతుల శ్రీనివాస్

**ఖిలావరంగల్, ఏప్రిల్24, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పోపా అధ్యక్షునిగా శామంతుల శ్రీనివాస్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జాతీయ అద్యక్షుడు కందగట్ల స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు, పద్మశాలి కులస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సంఘం బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్‌న శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్త మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్, జిల్లా అధ్యక్షుడు ఆడేపు రవీందర్, గుండు కామేశ్వర్, సుధాకర్, రాజగోవిందు, సూర్యనారాయణ, చందురుబాబు, అశోక్, సంతోష్, శ్రీధర్, జానకిరాములు, రాజు, సుభాష్, రమేష్ పాల్గొన్నారు.

# గురుకులంలో సరుకుల మాయంపై విచారణ



**గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ గిరిజన బాలికల గురుకులం నుండి ఈనెల 24న నిత్యావసర సరుకులు మాయమైన సంఘటనపై జిల్లా అధికారులు విచారణకు ఆదేశించారు. ఈమేరకు ఎమ్మీఓ శ్రీదేవి, జిసిడిఓ విజయలక్ష్మి, కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావులు మంగళవారం గురుకులాన్ని సందర్శించి సంఘటనపై విచారణ చేపట్టారు. గురుకులం నుండి కొంతమంది సిబ్బ ంది సోమవారం కొన్ని నితా ్యవసర వస్తువులను అక్రమంగా తరలించిన వ్యవహారాన్ని గుర్తించిన స్థానికులు ఫోటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేసారు. ఆ తర్వాత ఈ సంఘటన గురించి దినపత్రికల్లో కూడా వార్తలు ప్రచురితం అయ్యాయి. గురుకులం నుండి సరుకులు తీసుకువెళ్లడాన్ని అభ్యంతర పెట్టిన స్థానికులు దీనిపై జిల్లా విద్యాశాఖాధికారికి కూడా ఫిర్యాదు చేసారు. ఈ క్రమంలో మంగళవారం ఒక పక్క అధికారులు విచారణ జరపుతుండగానే గురుకులం ఇంచార్జి ప్రత్యేకాధికారి మేడ వసంతను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి రామారావు ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో గురుకులం సిబ ్బంది ఒక్కసారిగా కంగు తిన్నారు. విచారణకై గురుకులానికి అధికారులు వెళ్లిన సమయానికి ప్రత్యేకాధికారితో సహా సిబ్బంది అందరు అక్కడే అందుబాటులో ఉండగా అధికారులు తొలుత రిజిష్టర్లను తనిఖీ చేసారు. అయితే స్టాక్ రిజిష్టర్లు మాత్రం గురుకులంలో అందుబాటులో లేకపోవడంతో అధికారులు ప్రశి ్నంచారు. స్టాక్ రిజిష్టర్లను అకౌంటెంట్ నీల తన ఇంటి వద్ద ఉన్నట్లు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన విచారాణాధికారులు స్వయంగా తమ వాహనం ఇచ్చి స్టాక్ రిజిష్టర్ల కొరకు అకౌంటెంట ్‌ను మహబూబాబాద్ పంపించడం గమనార్హం. అయితే ఈలోగా పలు అంశాలపై ఎస్ఓను, అక్కడున్న సిబ్బందిని అధికారులు విచారణ జరిపారు. ఈనెల 21రోజే విద్యార్థులందరినీ ఇళ్లకు పంపించినప్పటికీ 24 వరకు వారికి రిజష్టర్లలో హాజరువేసి ఉండడాన్ని చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. అదే విధంగా హాజరు రిజిష్టర్లలో పలు చోట్ల వైట్‌నార్‌ను ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. గంటన్నర తర్వాత స్టాక్ రిజిష్టర్ల్లు రావడంతో వాటిని పరిశీలించిన అధికారులు స్టోర్‌రూంలో ఉన్న స్టాకుతో సరి చూసారు. స్టాకు రిజిష్టర్‌లో ఉన్న లెక్కలకు, అక్కడున్న సామాగ్రి సంఖ్యకు పొంతన కలవకపోవడంతో అధికారులు అకౌంటెంట్‌ను ప్రశ్నించారు. అధికారికంగా ఉపయోగించే స్టాక్‌రిజిష్టర్లు కాకుండా ఆ సమయం వరకు అక్కడ అందుబాటులో ఉన్న సరుకుల జాబితా ప్రకారమే తెల్లకాగితంపై స్టాక్ వివరాలను రాసి గురుకులం సిబ ్బంది విచారణాధికారులకు అందజేయడంతో వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. స్టాక్ రిజిష్టర్లలో ఉన్న వివరాలను మాత్రమే తాము పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేసారు. ఇదిలా ఉండగా విద్యార్థులు లేకున్నా హాజరు ఎలా వేస్తారంటూ తరగతి టీచర్లను విచారణాధికారులు ప్రశి ్నంచగా తమతో బలవంతంగా వేయించారంటూ వారు జవాబు ఇవ్వడంతో అధికారులు సున్నితంగా మందలించారు. స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి కౌన్సి లింగ్ ఇచ్చారు. అనంతరం విచారణాధికారులు విలేకరులతో మాట్లాడుతూ గురుకులంలో నిత్యావసర సరుకులు మాయమైనట్లుగా వచ్చిన ఆరోపణలకు ఇక్కడ తమ విచారణలో వెల్లడైన అంశాలు అద్దంపడుతున్నాయన్నారు. ఈ తతంగానికి మొత్తం గురుకులం అకౌంటెంట్ వ్యవహరించిన తీరే కారణమని చెప్పారు. రికార్డులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. తమ విచారణ నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని, ఈ వ్యవహారానికి సంబంధించి భాధ్యులైన సిబ్బంది అందరిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు.

**ఇంచార్జి ప్రత్యేకాధికారి సస్పెన్షన్**

**ఉద్యోగి ఇంటిలో స్టాకు రిజిష్టర్లు**

**సరుకుల మాయం వాస్తవమే అన్న అధికారులు**

**మరికొందరిపై పడనున్న వేటు?**

### ఎస్ఎంసిని పట్టించుకోలేదు: చైర్మన్ చంద్రు

బ్రాహ్మణపల్లి గురుకులం అధికారులు ఎస్ఎంసిని పక్కకు పెట్టారని, ఏ కార్యక్రమాలు జరిగినా తమకు సమాచారం ఉండడంలేదని, చివరికి చివరి పనిదినంనాడు కూడా పేరేంట ్స్ కమిటీ సమావేశం నిర్వహించని పరిస్థితి ఉందని ఎస్ఎంసి చైర్మన్ బోడ చంద్రు వాపోయారు. గురుకులంలో సరుకులు మాయం అయినట్లు తెలుసుకున్న చంద్రు మంగళవారం మధ్యాహ ్నం గురుకులాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పండుగలకు కూడా తమకు ఆహ్వానం ఇవ్వలేదని,



గురుకులంలో అవకతవకలు జరుగుతున్నట్లు గురుకులంలో చదువుకుంటున్న తమ పిల్లల ద్వారా, ఇదే గురుకులానికి చెందిన వేరే విద్యార్థినులు, పేరెంట్స్ ద్వారా తెలుసుకొని తానే కొన్ని సార్లు గురుకులానికి వెళ్లి ఎస్ఓను, సిబ్బందిని ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించే వారని తెలిపారు. చైర్మన్‌గా తాను ఎదుర్కొన్న అనుభవాలను, అవకతవకలకు సంబంధజంచి తెలుసుకున్న విశయాలను వివరిస్తూ విచారణాధికారుల ద్వారా జిల్లా విద్యాధికారికి చంద్రు మెమోరాండం అందజేసారు.

### గురుకులం సిబ్బందిని బదిలీ చేయాలి: సురేష్‌నాయక్

బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులంలో దీర్ఘకాలికంగా పని చేస్తున్న సిబ్బందిని వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని, అప్పుడే గురుకులం నిర్వహణ తీరు బాగుపడుతుందని టిబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్ అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం రోజు గురుకులానికి విచారణాధికారులుగా వచ్చిన ఎమ్మీఓ, జిసిడిఓలకు ఆయన వినతిపత్రం అందజేసారు. అనేక సంవత్స రాలుగా గురుకులంలో పాతుకుపోయి పని చేస్తున్న సిబ్బంది వల్లనే గురుకులం నిర్వహణలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, దీనిపై అధికారులు వెంటనే ధృష్టి సారించి లాంగ్‌స్టాండింగ్‌గా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలని కోరారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యాధికారి ఆలెం అప్పయ్య



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అభినవ్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్స వం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆలెం అప్పయ్య పాల్గొన్నారు. మండలంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. జిల్లా వైద్య అధికారి అప్పయ్య మాట్లాడుతూ .. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. అలాగే పరిసరాలలో మురుగు నీటిని నిల్వ ఉంచరాదని అన్నారు. మండలంలోని ప్రజలు జ్వరం వస్తే కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే వెంటనే సంపాదించాలని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్మాణం చేస్తున్న డాక్టర్స్ క్వాటర్స్ భవనంను పరిశీలించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించారు. అలాగే మండల కేంద్రంలోని సబ్ సెంటర్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది సకాలంలో హాజరవుతూ కన్నాయిగూడెం మండల ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్, హెచ్ఈ తిరుపతి, సీహెచ్‌వో దూర్గారావు, భాస్కర్, సంపత్, హెల్త్ అసిస్టెంట్ ఓం.ప్రకాష్‌భాస్కర్, లక్ష్మణ్, గంగాధర్, కంటి వెలుగు నోడల్ అధికారి పవన్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా స్కీంను ప్రచారం చెయ్యాలి

## మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 25:**

మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలోని పీ.హెచ్.సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ చేసి మహిళలు ఆరోగ్య పరీక్షల పై అవగామన కల్పించాలని ఆరోగ్య మహిళా స్కీంలో రోగుల సంఖ్య తగ్గిన విఫయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఆరోగ్య మహిళా స్కీంపై అవగాహన కల్పించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఈ స్కీంలో మహిళలకు 8 రకాల రోగాలకు సంబంధించి ఉచిత పరీక్షలు, నిర్వహించి మందులను అందించ నున్నారనీ ప్రతి మంగళవారం ఆరోగ్యం మహిరళ పరీక్షలు చేస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హుచ్.ఓ సాంబశివరావు, డిప్యూటీ డి.ఎం.హుచ్.ఓ యాకూబ్‌పాషా, ఎంపీడీవో తూర్పాటి సునీత, డా.శోధారాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల అధ్యక్షురాలు మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 25:**

మండల కేంద్రంలో స్థానిక జెడ్పిప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఎంపీపీ మేకల స్వప్న ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నయనం ప్రధానం మానవ శరీరంలో కంటిచూపు అనేది ప్రధాన మైనదని ఎప్పటికప్పుడు కళ్ళను చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలలో వైఎస్ ఎంపీపీ తంగడ నగేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేఘ, వైద్య అధికారి డా.హైమద్, డా.జూనైథ్, డా.రమేష్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గోన్నారు.

# రామప్పకు యునెస్కో గుర్తింపు

## ప్రజల జీవన విధానంపై సర్వే నిర్వహించాలి

## ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తన ఛాంబర్‌లో హైదరాబాద్ లోని ఇండియన్ ఇని ్స్టట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్ సైన్ ్స అండ్ టెక్నాలజీకి సంబంధించిన అసోసియేట్ ప్రొఫెసర్ మోహన్ రాఘవన్ మరియు వారి బృందంచే మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పలో ముఖ్యంగా ప్రపంచ వారసత ్వ సంపదగా గుర్తింపు పొందక ముందు పొందిన తర్వాత అక్కడ ఉన్న లోకల్ కమ్యూనిటీస్ యూత్ ఎంప్లాయ్‌మెంట్ ఏ విధంగా ఉండేది, వారసత్వ సంపద గుర్తింపు పొందిన తర్వాత ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు రావడంతో పాటు బిజినెస్ పరంగా అభివృద్ధి చెంతుందని, ఆ తర్వాత ఏ విధమైన ఉపాధి అవకాశాలు లోకల్ పీపుల్ కి ఉంటది, అలాగే టూరిస్ట్



గైడ్స్‌కు క్రాఫ్ట్ మెన్స్‌కి ప్లస్ వరంగల్ లో ఉన్న ట్రావెలింగ్ టూర్ ఆపరేటర్స్‌కి హోటల్ బిజినెస్ కి ఏ విధమై న డెవలప్‌మెంట్ ఉంటుందో అనే అంశంపై రీసెర్చ్ చేయవలసిందిగా కోరారు. అదే విధంగా లోకల్ యూత్‌కి రామప ్పలో చిన్న చిన్న హ్యాండీక్రాఫ్ట్స్ కుటీర పరిశ్రమ లాంటివి ఏర్పాటు చేసుకునేందుకు ఏ విధమైన అవకాశాలు ఉంటాయో స్టడీ చేయుటకు ఈ బృందాన్ని వెంటనే రామప్పను సందర్శించవలసిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కౌశిక్ గ్రోతి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టూరిజం గైడ్ శ్రీనివాస్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డా. కుసుమ సూర్య కిరణ్ పాల్గొన్నారు.